సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/


శుక్రవారం • 16 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 228 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



మహా.. అపచారం

- అప్పన్న సన్నిదిలో వరుస తప్పిదాలు
- రాజభోగం సమయంలో గర్భగుడిలో మహిళ జపం
- ప్రసాదాల తయారీ బాధ్యతలు అన్యమతస్థులకు
- మంటగలుస్తున్న ఆలయ సాంప్రదాయం
- ఈవో రామచంద్రరరావు వైఖరిపై సర్వత్రా విమర్శలు



సింహాచలం, న్యూస్‌లీడర్ : చారిత్రాత్మకమైన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహాస్వామి(అప్పన్న) ఆలయంలో ఇటీవల కాలంలో వరుసగా అపచారాలు జరుగుతుండడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం సింహాద్రి అప్పన్న ఆలయంలో ఎన్నో కట్టు బాటులున్నాయి. రాష్ట్రంలో తిరుపతి తరహాలో సింహాచలంలో కూడా అనేక ఆచార, సాంప్రదాయాలను కట్టుదిట్టంగా నిర్వ హిస్తూ వస్తున్నారు. ఎంతో పురాతన మైన ఈ ఆలయంలో సాంప్రదాయానికి పెట్టింది పేరు.అయితే ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో జరుగుతున్న అపచారాలు, ముఖ్యంగా విజయవాడ దుర్గ గుడిలో అర్ధరాత్రి జరిగిన క్షుద్ర పూజలు వ్యవ హారమై భక్తకోటి ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, అలాంటి ఛాయలు సింహాచలం దేవస్థానానికి తాకకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్న మూలంగా ఈ సారి సింహాచలం దేవస్థానంలో కూడా వరుస అపచారాలు జరుగుతూ రావడం గమనార్హం. తాజాగా ఈ నెల 12 వ తేదీన అపచారం చోటు చేసు కుంది. స్వామివారి రాజభోగం సమయంలో ఒక మహిళ స్వామి వారి గర్భగుడిలో తిష్ట వేసింది. స్వామికి నివేదన ప్రతి రోజు మధ్యాహ్నం 11.30 నుండి 12.00 వరకు జరుగుతుంది. అయితే ఆ సమయంలో అక్కడికి ఎవ్వరిని అను మతించరు. కానీ అందుకు విరుద్దంగా ఈ నెల 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం రాజభోగ సమయంలో ఒక మహిళకు అనుమతించినట్టు తెలుస్తోంది. ఏకంగా స్వామికి నివేదన పెట్టి ,దాదాపు అర గంట సేపు గర్భ గుడిలోనే ఆమె జపం చేసు కుంటూ కనిపించినట్టు భక్తులు పేర్కొం టున్నారు. ఈ విషయం ఆలస్యంగా గ్రహిం చిన వైదిక వర్గాలు అదే ప్రసాదాన్ని స్వామికి నివేదన చేసేసారు. దీనితో ఆలయంలో మరొక అపచారం జరిగింది. ఒక వేళ స్వామికి నివేదన చేసే భోగాలు ఏవైనా ఇతర వ్యక్తులు తాకినా, గర్భగుడిలో చూసిన సంప్రోక్షణ

మిగతా 3లో ▶

దీవించు వినాయకా...



గురువారం నుంచి మొదలైన పదో తరగతి పరీక్షలకు వెళ్ళేముందు ఆశీలుమెట్ట వద్దనున్న సంపత్ వినాయకుడి గుడిలో హాల్ టికెట్లతో దీవించమని స్వామి వారిని కోరుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు...

మహాత్మా.... మన్నించు

- బీచ్‌రోడ్డులో బిచ్చగాళ్ళు వేషం
- గాంధీజీ గెటప్‌లో జనాలకు ఆకర్షణ
- దేశం పరువు తీస్తున్న ప్రబుద్ధులు
- "పూర్ గాంధీ" అంటూ జాలిచూపుతున్న విదేశీయులు
- కట్టడి చేయాలంటూ పలువురు సీపీకి వినతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏళ్ల తరబడి భారతదేశాన్ని ఏలిన బ్రిటీష్‌వారిని తన శాంతి యుత పోరాటాలు ద్వారా దేశం నుండి తరమి కొట్టి, దేశ ప్రజలకు స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీని అగౌరవ పరుస్తూ కొందరు వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా ఆక్షేపణకు గురి చేస్తోంది. కొందరు బిచ్చగాళ్లు తమ స్వార్ధ స్వప్ర యోజనాలు కోసం, పొట్ట కూటి కోసం మహాత్మా గాంధీ వేషంలో నగరంలోని పలు పర్యాటక ప్రదేశాల్లో దర్శనమిస్తూ అటువైపుగా వెళ్లే వారిని ఆకర్షిస్తూ బిచ్చమెత్తుకోవడం గమనార్హం. ప్రముఖ పర్యాటక కేంద్రమైన విశాఖ నగరంలో బీచ్ రోడ్డుతో పాటు, పలు పర్యాటక ప్రదే శాలను వేదికగా చేసు కొని మహాత్ముని పరువు తీస్తున్నారు. ఈ వేషం కోసం వారికి రూ.200 మాత్రమే ఖర్చు కాగా, ప్రతి రోజు వారు వెయ్యి రూపాయలు వరకు సంపాదిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే కేవలం తమ సంపాదన కోసం జాతిపిత పరువును బజారున పెట్టి దండుకోవడం విచారకరం.గాంధీ పేరు చెప్పుకొని వారు వేస్తున్న వేషానికి ప్రతీరోజు ఆదాయం అధికంగా రావడంతో దాన్ని

మిగతా 2లో ▶

కేంద్రంపై అవిశ్వాసం

టీడీపీ సహా అన్ని పార్టీలకు వైఎస్ జగన్ లేఖ!

న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ ప్రభుత్వంపై శుక్రవారం వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం పెట్టబోతోంది. అవి శ్వాస తీర్మా నానికి మద్దతు పలుకాలని కోరుతూ అన్ని పార్టీలకు లేఖలు రాయా లని నిర్ణయించింది. 15 రోజులుగా పార్ల మెంట్‌లో పోరాడుతున్నా కేంద్రం ఒక్కసారి కూడా చర్చకు అవ కాశం ఇవ్వకపోవడంతో వైఎస్ఆర్ సీపీ వ్యూహం మార్చింది. పార్లమెంటు సమావేశాలను ముందస్తుగానే వాయిదా వేస్తారనే సమాచారంతో మార్చి 21న కాకుండా 16వ తేదీ శుక్రవారం అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీకి కూడా లేఖ రాయబోతోంది. ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చని నేపథ్యంలో, తాము పెడుతున్న అవిశ్వాస తీర్మానికి టీడీపీ కూడా మద్దతు పలకాలని లేఖలో కోరనుంది. అవసరమైతే రాజీనామాలు చేసేందుకు

మిగతా 2లో ▶



ఎదురుదాడికి దిగండి..

వ్యక్తిగత విమర్శలు వద్దు

టీడీపీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం

జగన్‌ను, పవన్‌ను మోస్తున్న నరేంద్ర మోదీ



అమరావతి : పవన్ కల్యాణ్ చేసిన విమర్శలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు దీటుగా స్పందిం చాలని చంద్ర బాబునాయుడు తన నేతలను కోరారు. గత రాత్రి ఆయన ప్రసంగం తరువాత టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గురువారం ఉదయం ఆయన ఎం పీలు, అసెంబ్లీ వ్యూహ కమిటీ ప్రతి నిధులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. పవన్ కల్యాణ్ విమర్శల వెనుక ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని ఆరోపించిన ఆయన, ఓ పథకం ప్రకారం బుదరజల్లే ప్రయత్నాలు మొదలయ్యాయని అన్నారు. ఆయన విమర్శలు, ఆరోపణలపై ఎదురుదాడికి దిగాలని

మిగతా 2లో ▶

టెన్త్ విద్యార్థి దుర్మరణం



బైక్‌పై తండ్రితో కలిసి సాయిబాబ గుడికి వెళుతుండగా ప్రమాదం

బైక్‌ను ఢీ కొట్టి పరారైన కారు డ్రైవర్

కశింకోట, న్యూస్‌లీడర్ : కారు ఢీ కొన్న సంఘటనలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో దుర్మణం పాలయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జి.సింగారం గ్రామానికి చెందిన కిల్లాడి శ్రీనివాసరావు(15) తన తండ్రి కాంతారావుతో కలిసి పరీక్షలకు హాజరయ్యే ముందు చింతలపాలెంలోగల సాయిబాబాను దర్శించుకొనేందుకు బైక్‌పై గురువారం ఉదయం వెళుతున్నాడు. అయితే జాతీయ రహదారిపై తాళ్లపాలెం సమీపంలోగల హైస్కూల్ ఎదురుగా వచ్చే సరికి వెనుక నుంచి వస్తున్న కారు వీరు ప్రయాణిస్తున్న బైక్‌కు ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణం చేస్తునన తండ్రీ కొడు కులు ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. అయితే ప్రమాదంలో శ్రీనివాసరావుకు తలపై బల మైన గాయం తగలడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస రావు తండ్రి కాంతారావుకు ఎటువంటి ప్రమాదం

మిగతా 2లో ▶



ఈయన మాటలేవీ అంత తొందరగా నమ్మలేం. ఒక ఆర్నెల్లు అబ్జర్వేషన్‌లో పెట్టాల్సిందే..!

పీఎన్‌బీలో మరో మోసం

ఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) లో వెలుగుచూసిన రూ. 12వేల కోట్ల కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిం చిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే బ్యాంకులో మరో మోసం బయట పడింది. పీఎన్‌బీ ముంబయి బ్రాంచ్‌లో రూ.9 కోట్ల మేర మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు విశ్వసనీయ వర్గాల




సమాచారం. ఎక్కడైతే రూ. 12వేల కోట్ల కుంభకోణం జరిగిందో అదే బ్రాంచ్‌లో తాజా మోసం కూడా వెలుగుచూడటం గమనార్హం. చాంద్రీ పేపర్, అల్లయిడ్ ప్రొడక్ట్స్ ప్రయివేట్ లిమి టెడ్‌కు చెందిన కొందరు అధికారులు ఈ బ్రాంచ్‌లో

మిగతా 2లో ▶

సీబీఎస్ఈ 12వ తరగతి

ప్రశ్నాపత్రం లీక్

ఢిల్లీ : సీబీఎస్ఈ 12వ తరగతి అకౌంటెన్సీ పరీక్ష ప్రశ్నా పత్రం లీకైంది. సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్ వాట్సాప్ ద్వారా ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో తొలుత పేపర్ బయటకు వచ్చింది. అకౌంటెన్సీ పరీక్ష రెండో సెట్ ప్రశ్నాపత్రంతో లీకైన పేపర్ మ్యాచ్ అవుతున్నట్లు సమాచారం. పేపర్ లీక్ ఎలా



జరిగిందో గుర్తించేందుకు నిపుణులతో కూడిన కమిటీ దర్యాప్తు చేస్తోందని సీబీఎస్ఈ వెల్లడించింది. పేపర్ లీకైనట్లు తెలియగానే సీబీఎస్ఈ వెంటనే సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీంతో పరీక్ష రద్దు చేయాల్సిన అవసరముందా? అని అధికారులు పరిశీలిస్తున్నారు. నేడు అకౌంటెన్సీ

మిగతా 3లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శుక్రవారం 16-3-2018 | *Minimum 1 week* | రోజుకి రూ.40/- మాత్రమే *Size : 1x3*

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-7/4

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్లి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11384 13/3 - 14/4



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

WANTED
ఎలక్ట్రికల్ వర్క్‌లో పనిచేయుటకు హెల్పర్ కావలెను.
86885 97597
11385 13/3-20/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిది
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 10/4

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, టర్మ్‌లోన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 11/4

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11090 9/3-16/3

WANTED
బోర్స్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు భార్యా,భర్తలు కావలెను. తెలుగు చదవడం మరియు వ్రాయటం రావలెను. ఉచిత వసతి+భోజన సదుపాయం కలదు. ఆకర్షణీయమైన జీతం.
99498 30230
95733 16975
11443 10/3 - 17/3

కావలెను
A/C సెల్ షాపులో జాబ్. సేల్స్ హెల్పర్స్‌గా చేయుటకు గర్ల్స్ కావలెను. వయస్సు : 18-25 సం॥ అర్హత :10th+, జీతం : 6000+కమీషన్ డాబా గార్డెన్స్, వైజాగ్
9848380275, 8074447933
11508 14/3-21/3

A P S R T C
మద్దిలపాలెం డిపో విశాఖపట్నం వాల్వో బస్సులో పనిచేయుటకు బాయ్స్ కావలెను
8247669440, 8332885947
11383 11/3-18/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1500/-లతో **గోవా యాత్ర**
మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 24/3

PLOT FOR SALE
లక్ష రూపాయలకే 100 చ॥గ॥ ఇంటి స్థలం. కొ(20-45) ఎస్.కోట దరి బొద్దాం గ్రామ సమీపంలో కొండగంగుపూడి గ్రామంలో. రిజిస్ట్రేషన్ చార్జీలు అదనం. మార్కెటింగ్ చేయుటకు సంప్రదించవలెను.
B.V. PRASAD
93979 19959
11446 13/3-20/3


SITE FOR SALE
అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, కొండపల్లి వారి వీధిలో గల 807 చ.గ. ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు.
9393122707, 9247437007
11444 11/3-18/3

మూలికా వైద్యం
అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును.
డా॥ సి.హెచ్. రామకృష్ణ
విజయవాడ
84650 56299
11093 12/3-19/3

WANTED
Part Time రోజు 4 గం.
డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. నెలకు జీతం : 6000/- + కమిషన్
90528 58067
11382 11/3-18/3

కావలెను
త్వరలో ప్రారంభంకానున్న జ్యూయలర్ షాపు లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
98660 58809
99514 13821
11378 8/3 - 16/3

కా వ లె ను
త్వరలో ప్రారంభం కానున్న కంపెనీకు ప్రమోషన్ కొరకు ఏజెంట్లు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంలో కావలెను.
91107 94412
11445 11/3-18/3



FLAT FOR SALE
2nd Floor 910 Sft
Reasonable Price
D.No. 53-20-17/3
Maddilapalem Area
Visakhapatnam.
99129 06088
11441 9/3-16/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11383 12/3 - 11/4

BUSINESS OFFER
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to20 %. ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. FreeTrading & Training
3. 100% Gaurented Returns.
70363 99399
63011 82606
11373 06/03-07/04

లీడర్
చదవండి !
చదివించండి!!

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో ప్రారంభం కానున్న ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11381 11/3-18/3

కావలెను
పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు స్టాఫ్ వెంటనే కావలెను.
HP పెట్రోల్ బంక్
శ్రీ కరకచెట్టు పోలమాంబ గుడి ఎదురుగా, పెదవాల్తేరు, వైజాగ్.
98662 76747
88847 44482
11092 11/3-18/3

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల స్టాల్ బాయ్స్, దోస మాస్టర్లు కావలెను.
దొండపర్తి జంక్షన్, వైజాగ్.
95532 26222
11507 11/3-18/3

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11094 12/3 - 19/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11432 02/3 -17/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11076 2/3-17/3

కడియం వారి గోదావరి ఫ్లవర్ డెకరేటర్స్
ఇప్పుడు విశాఖలో ప్రారంభం. వివాహది శుభకార్యాములకు ఫ్లవర్ డెకరేషన్స్ తక్కువ రేట్లకే చేయబడును.
సాయిబాబా గుడి దగ్గర ప్రశాంతి నగర్ గోపాలపట్నం, వైజాగ్.
96523 63237
90102 21228
11082 09/03-16/03

హోమియో
చర్మ,కీళ్లు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

కావలెను
ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ సూపర్‌వైజర్స్ దోస మాస్టర్లు కావలెను.
99491 76199
99499 96867
11387 14/3-21/3

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11082 7/3-22/3

పీఎన్‌బీలో మరో మోసం

(మొదటి పేజీ తరువాయి)

రూ. 9కోట్ల మోసపూరిత లావాదేవీలకు పాల్పడినట్లు సమాచారం. దీంతో ఆయా సంస్థలపై సీబీఐ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అటు పీఎన్‌బీ గానీ.. ఇటు చాంద్రీ పేపర్ గానీ ఇంత వరకూ స్పందించలేదు. ఇటీవల పీఎన్‌బీ ముంబయి బ్రాంచ్‌లో రూ. 12వేల కోట్లకు పైగా కుంభకోణం వెలుగుచూసిన విషయం తెలిసిందే. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన బంధువు మెహుల్ ఛోక్సీ తది తరులు ఈ బ్యాంకు నుంచి అక్ర మంగా లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్‌లు తీసుకుని విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు ఆరోపణలు ఎదు రయ్యాయి. దీంతో వారిపై సీబీఐ, ఈడీ కేసులు నమోద య్యాయి. అయితే కుంభకోణం బయట పడటానికి చాలా రోజుల ముందే నీరవ్, ఛోక్సీలు దేశం విడిచి వెళ్లి పోయారు. వారిని భారత్‌కు రప్పించేందుకు ఈడీ, సీబీఐ విస్తృత ప్రయత్నాలు చేస్తోంది. ఈ కేసులో వారిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇప్పటికే ఈడీ అధికారులు ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించారు.

91 మంది దేశం విడిచి వెళ్లకుండా..

పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం ప్రభావంతో బ్యాంకు మోసాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. మోసాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని యత్నిస్తోంది. ముఖ్యంగా వారు దేశం విడిచి వెళ్లి పోకుండా ఆంక్షలు తీసుకురావాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే దేశం విడిచి పారిపోతారు అని భావిస్తున్న వారి జాబితాను తయారుచేసిందట. వీరంతా బ్యాంకు రుణాలు ఎగ్గొట్టిన, మోసపూరిత లావాదేవీలకు పాల్పడిన కేసుల్లో నిందితులు లేదా ఆ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులే. ఈ మేరకు పేరు చెప్పడానికి నిరాకరించిన ఓ అధికారి ఈ విషయాలను వెల్లడించారు. ఇలాంటి కేసులకు సంబంధించి మొత్తం 400 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదార్లను గుర్తించగా అందులో 91 మందితో ప్రభుత్వం జాబితాను తయారుచేసినట్లు తెలుస్తోంది. వీరు దేశం విడిచి వెళ్లకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఆర్థికశాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా.. ఇప్పటికే రూ. 50కోట్లకు పైబడి బ్యాంకు రుణాలు ఇవ్వాలంటే ఆ ఖాతాదారుల పాస్‌పోర్టు వివరాలను ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ ఆ ఖాతాదారులు మోసానికి పాల్పడినట్లు తేలితే సదరు వ్యక్తి పాస్‌పోర్టు వివరాలను బ్యాంకులు విదేశాంగ శాఖకు అందిస్తాయి. అప్పుడు వారు దేశం విడిచి వెళ్లకుండా విదేశాంగ శాఖ నిఘా పెడుతుంది అని సదరు అధికారి తెలిపారు.

టెన్త్ విద్యార్థి దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

జరగలేదు. అయితే బైక్‌ను ఢీ కొట్టిన కారు మాత్రం ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో ప్రమాదానికి కారణమై కారుకు సంబంధించి వివరాలు సేకరించేందుకు కశింకోట పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కశింకోట ఎస్ఐ మధుసూదనరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంతారావుకు శ్రీనివాసరావు, ఒక కూతురు ఉంది. శ్రీనివాసరావు తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఈ ఏడాది పదవ తరగతిలోకి ప్రవేశించారు. దీంతో గురువారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగి చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అలాగే గ్రామంలో విషాధఛాలు అలుముకున్నాయి. ఈ మేరకు తాళ్లపాలెం గ్రామ వైస్ సర్పంచ్ అద్దంకి సతీష్, పందల సూరిబాబు, ఒమ్మి రమణ, సబ్బి శ్రీను, వియ్యపు సింహాచలం, మువ్వల అప్పలనాయుడు తదితరులు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

కేంద్రంపై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

కూడా వైసీపీ రెడీ అయింది. పార్ల మెంటు నిరవధికంగా వాయిదా పడేనాడు... రాజీనామాలు చేసే అవకాశం ఉంది. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, గతంలో చెప్పిన తేదీకంటే ముందే అవిశ్వాస తీర్మానానికి వైసీపీ మొగ్గు చూపడం గమనార్హం. ఈ మేరకు ఆయా పార్టీల నేతలను వైఎస్ఆర్ సీపీ ఎంపీలు కలుస్తున్నారు. బీజేడీ నేత భర్తృహరి మెహతాబ్, టీడీపీ ఎంపీ తోట నర సింహం, టీఆర్ఎస్ ఎంపీ జితేందర్ రెడ్డి తదితరులను కలిసిన వైఎస్ఆర్ సీపీ ఎంపీలు ప్రత్యేక హోదా కోసం ప్రవేశపెడుతున్న అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా రోజే వైఎస్ఆర్ సీపీ ఎంపీలు రాజీనామాలు చేయనున్నారు.

కాగా అంతకు ముందు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి నివాసంలో వైఎస్ఆర్ సీపీ ఎంపీలు సమావేశం అయ్యారు. పార్లమెంట్ సమావేశాలు త్వరగా ముగియనున్న నేపథ్యంలో అవిశ్వాసం పెట్టాలని వైఎస్ఆర్ సీపీ నిర్ణయించినట్లు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ప్రత్యేక హోదా సాధించేవరకూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, హోదాపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. హోదాపై మొదట నుంచి పోరాడుతుంది వైఎస్ఆర్ సీపీనే అన్నారు. తమ స్వప్రయోజనాల కోసం చంద్రబాబు హోదాను తాకట్టు పెట్టారని, తమ పోరాటం వల్లే చంద్రబాబు దారిలోకి వచ్చారన్నారు. నాలుగేళ్లుగా హోదాపై మాట్లాడని పవన్ కల్యాణ్ ఇప్పటికైనా మాట్లాడినందుకు సంతోషంగా ఉందన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ...

ఇక ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండు చేస్తూ వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు ఆందోళన గురువారం కూడా కొనసాగింది. గురువారం లోక్‌సభలో ఎంపీలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, వరప్రసాద్ స్పీకర్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇక రాజ్యసభలోనూ ఎంపీ విజయసాయి రెడ్డి ఆందోళన కొనసాగించారు. అంతకు ముందు వైఎస్ఆర్ సీపీ ఎంపీలు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. ఏపీకి న్యాయం చేయలంటూ ఫ్లకార్డులు ప్రదర్శించారు.

లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ ఎంపీలతోపాటు విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. విభజన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ సభ్యులు ప్రతిరోజూ ఆందోళనలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గురువారం కూడా టీడీపీ సభ్యులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. కాగా.... వెల్‌లోకి వెళ్లి విపక్ష సభ్యులు పలు నినాదాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఆయా బిల్లులకు ఆమోదం తెలిపారు.

మహాత్మా.... మన్నించు

(మొదటి పేజీ తరువాయి)

రుచుమరిగిన బిచ్చగాళ్లు ఎక్కడిపడితే అక్కడ దీన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా నగరం పర్యాటక ప్రదేశం కావడంతో వివిధ దేశాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు విశాఖ నగరానికి వచ్చి వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో వారు పర్యాటక ప్రదేశాలతో పాటు మన దేశం గొప్పతనం, గతాన్ని కూడా ఆసక్తిగా తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నాడు ప్రపంచ దేశాల్లో మారుమోగిన మహాత్మాగాంధీ గురించి తెలియని వారుండరు. అయితే విదేశీ పర్యాటకులు ఇక్కడకు వచ్చిన సందర్భంలో వారు మహాత్మాగాంధీ వేషధారణలో వుంటున్న వ్యక్తులను చూసి అక్కడే నిల్చొని ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి తోచినంత డబ్బులు ఆ వేషగాడికి బిక్షగా వేసి, "పూర్ గాంధీ" అంటూ సంభోదిస్తుండడం చుట్టుపక్కల వున్న భారతీయులకు తీవ్ర మనస్థాపానికి గురిచేస్తోంది. దేశం కోసం మహాత్ముడు చేసిన త్యాగానికి గుడి కట్టి పూజించాల్సింది పోయి, దేవుడి లాంటి గాంధీజి వేషం కట్టి ఇలా వీధుల్లో బిచ్చమెత్తుకొని ఒక వైపు మహాత్మాగాంధీజీకి, మరో వైపు మన దేశానికి అప్రతిష్టపాలు చేస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. చాలా కాలంగానే ఇలా జరుగుతున్నా, అధికార యంత్రాంగం గాని, ప్రభుత్వం గాని పట్టించుకోకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు "పీపుల్ పవర్ ట్రస్ట్" ఈ వ్యవహారంపై స్పందించి ఒక అడుగు ముందుకు వేసింది. బీచ్‌రోడ్డు, పర్యాటక ప్రదేశాల్లో మహాత్ముని వేషధారణలో వుంటున్న వ్యక్తులు మూలంగా జరుగుతున్న అనర్థాలు, అక్కడ విదేశీయులు ఏ విధంగా జాలిచూపిస్తున్నారో తమకు అక్కడ ఎదురైన అనుభూతిని వివరిస్తూ నగర పోలీస్ కమిషనర్ యోగానంద్‌కు వినతి పత్రం అందచేశారు. దీన్ని నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వి.వెంకటరామ్ తదితరులు కోరారు.దీనిపై ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎదురుదాడికి దిగండి..
వ్యక్తిగత విమర్శలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

అయితే, ఆయన వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని మాత్రం ఎటు వంటి విమర్శలూ చేయవద్దని సూచించారు. ఆయన చేసిన ప్రతి ఆరో పణకూ సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. తమిళనాడు తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌ను రాజకీయంగా బలహీనపరిచేందుకు తెరవెనుక కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బలమైన నాయకత్వం ఉన్న చోట బల హీన పరిచేలా కొందరు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రాన్ని, తెలుగుదేశం పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని.. తెదేపా ఇలాంటి కుట్రలెన్నింటినీ దాటుకుని వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఐదుకోట్ల మంది తమ హక్కుల కోసం ముక్తకంఠంతో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఏవైనా విమర్శలుంటే ఎన్నికలప్పుడు చేయాలి గానీ.. ఇది సమయం కాదన్నారు. బాధ్యత గల వ్యక్తిగా పవన్ రాష్ట్రం హక్కుల కోసం పోరాడాలని.. ముఖ్యమంత్రిని బలహీన పరచడం తగదని సీఎం అభిప్రాయపడ్డారు. విమర్శలు హుందాగానే ఉండాలని... తనను ఎవరు తిట్టినా, తిట్టించినా అవి తనకు ఆశీర్వాదాలే చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరూ ఆవేశకావేశాలకు లోనుకారాదని.. ఇది కీలక సమయమని, అందరి లక్ష్యం రాష్ట్ర ప్రయోజనాల మీదే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. నరేంద్ర మోదీ తన భుజాలపై ఒకవైపు పవన్‌ను, మరోవైపు జగన్‌ను మోస్తున్నట్టు స్పష్టంగా తెలు స్తోందని అభిప్రాయపడ్డారు. తన ప్రసంగంలో ఒక్కసారైనా ప్రధాని నరేంద్ర మోదీ పేరునైనా తలవని పవన్, లోకేష్ పై ఆరోపణలు చేయడం బాధను కలిగించిందని అన్నారు. ఎన్నింటినో త్యాగం చేసిన లోకేష్ రాజకీయాల్లోకి వచ్చాడని, అన్యాయం చేసిన వారిని వదిలేసి, పోరాడుతున్న వారిపై మాటల దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.

TODAY CLASSIFIEDS


BUSINESS OFFER
NBFC (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ)లో రిజిష్టర్ అయిన NEW SHOP కంపెనీలో కేవలం రూ॥ 1092/-లతో మెంబర్‌షిప్ పొందడం ద్వారా లక్షలు సంపాదించవచ్చు. అందరూ అర్హులే. ఫ్రీ ట్రైనింగ్ కలదు.
9581528420, 7330837549
11096 15/3-22/3

ఉద్యోగ అవకాశం
ప్రముఖ కార్పోరేట్ సంస్థలో పనిచేయుటకు మేనేజర్స్/మేనేజర్ ట్రైనీలు కావలెను. ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, వ్యాపార అనుభవం గలవారు అర్హులు. 30+, M/F, Part/Full Time. అధిక ఆదాయం.
9440559401, 8790511431
11510 15/3-16/4

ASR's "V" పార్లర్
బుధవారం & ఆదివారం
(పార్సిల్ మాత్రమే)
1 చికెన్ బిర్యానీ
1 మటన్ బిర్యానీ
చికెన్ స్టార్టర్
కేవలం : రూ. 299/-
చైనీస్ కాంబో : రూ. 100/- లకే
రూ. 150/- లకే
రూ. 230/- లకే
రూ. 299/- లకే
RTC కాంప్లెక్స్ TO రామాటాకీస్ రోడ్
GVMC జోన్-2 కార్యాలయం ప్రక్కన
వైజాగ్. ఫోన్ : 88865 44961
11097 15/3-

కావలెను
A/C సెల్ షాపులో పనిచేయుటకు యువతీ/యువకులు మరియు సేల్స్‌మెన్స్, సెల్‌ఫోన్లు రిపేరు చేయుటకు మెకానిక్-సాఫ్ట్‌వేర్ డవలప్ చేయుటకు యువకులు కావలెను.
డాబాగార్డెన్స్, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
9848292912, 0891-2535609
11509 15/3-22/3

LEASE/RENT
1000 Sft (Square Block) space for Rent/Lease at 3rd Floor, Road Facing @ Navaratna Jewel Square, Next to Vaibhav Jewelers, Dwarakanagar, Visakhapatnam.
Interested may contact :
91332 34447
95422 74447



11386 13/3-14/4

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

16 నుంచి ఏయూలో జాతీయ సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూ సోషల్ వర్క్ విభాగంలో ఈ నెల 16,17 రెండు రోజుల సదస్సు నిర్వహించనున్నట్టు సంచాలకులు ఆచార్య విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ ప్లాటినం జూబ్లీ అతిథిగృహంలో జరిగే ఈసదస్సులో దివ్యాం గుల సమస్యలు రక్షణాత్మక చర్యలు అన్న అంశంపై చర్చించ దానికి వివిధ రాష్ట్రాల నుంచి 14మంది ప్రతినిధులు హాజరు కానున్నట్టు ఆయన తెలిపారు.

విశాఖపట్నం శుక్రవారం 16-3-2018

ప్రభుత్వాలు ప్రమాదకర విధానాలు విడనాడాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ కార్మిక వర్గం



సీఐటీయూ అధ్వర్యంలో భారీ ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాలు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు ప్రమాదకర విధానాలను నిలువరించకపోతే జరగనున్న ఉద్యమంలో తీవ్ర పరిణామాలు చవిచూడకతప్పదని సిఐటీయూ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గునాయుడు ప్రభుత్వాలని హెచ్చరించారు. విశాఖ అఖిలపక్ష కార్మికసంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్ల ఆధ్వర్యంలో గురువారం సరస్వతి పార్కు నుండి జీవిఎంసీ గాంధీ పార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని డిమాండ్ చేశారు. వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపు మేరకు ఈ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. దేశాభివృద్ధికి కీలక భూమికపోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం పెట్టుబడుదారులకు దారదత్తం చేయాదాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికార మదంతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు దేశ లౌకిక పునాదులను పెకిలిస్తున్నాయని దుయ్యబట్టారు. మహాత్ముల విగ్రహాలను ధ్వంసం చేసి దేశంలో అల్లర్లు సృష్టిస్తున్నారని ఆగ్రహాం వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులకు భారీగా కోతపెట్టి పేదలను, కార్మికులను నష్టాల్లోకి నెడుతున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తక్షణమే నిలిపివేయాలని, రక్షణ రంగం, రైల్వే, చిల్లర వర్తకంలో విదేశీ పెట్టుబడులు అనుమతించకూద దన్నారు. కనీస వేతనం 18వేలుగా నిర్ణయించాలని, 44వ కార్మిక చట్టాలను 6లేబర్ కోడ్స్‌గా మార్చవద్దు అంటూ నినాదాలు చేశారు. ఎంవియాక్ట్ సవరణ బిల్లు, సిపిఎస్ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ ర్యాలీలో ప్రధానీ మోదీ దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్తూ కార్మికులు నినాదాలు చేశారు.

డిజిటల్ మోసాలపై

అప్రమత్తంగా వుండాలి

జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షురాలు సూర్య భాస్కరం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: సమాజంలో జరుగుతున్న డిజిటల్ మోసాలకు గురికాకుండా ప్రజలంతా అప్రమత్తంగా వుండా లని జిల్లా వినియోగదారుల ఫోరం అధ్య క్షురాలు సివి సూర్యభాస్కరం తెలిపారు. ప్రపంచవినియోగదా రుల హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జిల్లాసంఘం ఆద్వర్యంలో డిజిటల్ మోసాలపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చే సిన ఆమె మాట్లాడుతూ ఫేస్‌బుక్ లో ఒకరి పేరు బదులు మరోపేరు నమోదు చేసి, ముఖ్యంగా అందమైన అమ్మాయిల పేర్లతో మగవారే అకౌంట్లు ఓపేన్‌చేసి మోసాలుచేస్తు న్నారన్నారు. ఆఅకౌంట్లు జూసి ఆకర్షితులై మోస పోవద్ద న్నారు. ప్రముఖ కంపెనీల్లో ఆన్‌లైన్లో వస్తువులు కొంటే వాటిని కొరియర్ బాయ్‌లు బుక్‌చేసిన విలువైన వస్తువులు తీసేసి ఓడో తక్కువ ధర కల్గిన వస్తువులు పెట్టి యోసం చేస్తారన్నారు. పార్శిల్ ల ఓ వచ్చిన వస్తువును తెరిచి చూసిన తర్వాత డబ్బులు చెల్లించి వస్తువు తీసుకునే విదంగా పోలీస్‌శాఖ కృషిచేస్తుం దని తెలిపారు. త్వరలోనే కార్య రూపందాల్చే వీలుందన్నారు. డిజిటల్ మార్కెట్లో నిజాయితీ పెంపొందించే దిశగా చేపట్టిన ఈకార్యక్రమంలో ప్రజలు ఎ లాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వక్తలు వారి సూచనలం దించారు. వినియోగదారుల భద్రతా సంఘం అధ్యక్షుడు టి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో డీసీపీ ఫకీరప్ప, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్‌సెల్ అథారటీ సెక్రటరీ ఎస్.దామోధర రావు, శాస్త్రవేత్త ఆర్.తిరుమలరావు పాల్గొన్నారు.

జూడాల సమస్యలు పరిష్కరించండి

ఏపీజేయూడీఏ అధ్యక్షుడు ముఖేష్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మెడికో అధ్యక్షుడు ముఖేష్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకూ పోరాటం ఆగదని ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ముఖేష్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8వతేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు నిరవదిక సమ్మె చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నా ఆరోగ్యశాఖలో చలనం రాకపోవడం దురదృష్టకరమన్నారు. గత సెప్టెంబరు నుంచి వున్న బకాయిలు తక్షణమే చెల్లిస్తూ, స్టైఫండ్, హెనోరియంలను 15శాతం వరకూ పెంచాలని డిమాండ్ చేశారు. రోగులకు అసౌకర్యం కలుగకుండా అత్యవసరసేవలకు హాజరవుతున్నామన్నారు. ఎలక్టివ్ సేవలను మాత్రమే బహిష్కరించామని, ప్రభుత్వం జీవో విడుదల చేసినప్పటికీ అకౌంట్ ఫ్రీజింగ్ లోనే వుందన్నారు. జీవోలు కార్యరూపం దాల్చి తమకు న్యాయం జరిగే వరకూ వినూత్నంగా సమ్మెచేస్తూ ప్రభుత్వానికి తమగోడు వినిపిస్తామన్నారు. ఎమర్జెన్సీ విభాగమైన వైద్యశాఖను నిర్లక్ష్యంచేయడం తగదన్నారు. ప్రస్తుత డాక్టర్లు భవిష్యత్తులో ఎలా ప్రజలకు సేవలందించగలరని వాపోయారు. ప్రభుత్వపరంగా ప్రజలకు అందుతున్న వైద్యంలో అనేక తప్పిదాలు చోటుచేసుకుంటున్నాయని వెల్లడించారు. ఆరోగ్య శ్రీ ద్వారా డబ్బులు రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నారని, అక్కడ కొన్ని వైద్య పరీక్షలు నిర్వహిం చకపోవడం వలన రోగి ప్రాణాలకే ప్రమాదంగా మారుతున్నాయని వెల్లడిం చారు. ప్రభుత్వం తక్షణమే వైద్యవిభాగంలో వున్న సమస్యలపై దృష్టి సారిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీజూడా ఏఎంసీ సభ్యుడు కోదండ రామ్, ఏఎంసీ సీనియర్ అధ్యక్షుడు డాక్టర్ సందీప్, డాక్టర్ అనూష, డాక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాలో కారుచౌకగా భూమి ఎలా కాజేసావ్

- నిజాయితీ నిరూపించుకో పవన్‌కళ్యాణ్
- అరుకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గోవిందరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరెడ్డి

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: అమరావతి వద్ద ఖాజాలో ఎకరం రూ.25కోట్లు వరకూ మార్కెట్ ధర వుంటే కారుచౌకగా ఎకరం రూ.20లక్షలకే ఎలా కేజేశాడో పవన్‌కళ్యాణ్ చెప్పాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, అరుకు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు కాకి గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖపార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీల గురించి మాట్లాడతాను అన్నాహజారే తమ్ముడిని, పొట్టిశ్రీరాములు వారసుడిని అని ప్రగాల్బాలు పలికే పవన్ తనకు కూడా అదేప్రాంతంలో రూ.20లక్షలకే ఒక ఎకరం కొనాలని దానిని పేదప్రజలకు రాసిస్తానన్నారు. ఈసవాల్ ను స్వీకరిస్తే పవన్‌కి ఇప్పుడే మీడియా సమావేశంలో రాసిచ్చిన చెక్‌ను అందిస్తానన్నారు. కొనలేకపోతే తను ప్రజలకోసం పార్టీపెట్టలేదు. కేవలం పదవీకాంక్షతో పార్టీపెట్టానని, రాజకీయలబ్ధికోసమే అవాకులు చవాకులు పేలానని ఒప్పుకోవాలన్నారు. జనసేన ఆవిర్భావ సభలో తమ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ గురించి ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు చదివాడని ఎద్దేవాచేశారు. కొత్తగా పార్టీ పెట్టి, సభలునిర్వహించి కేంద్రంతో రాష్ట్ర ప్రయోజనాలకోసం పోరాడుతున్న తమపై బురద చల్లడం తగదన్నారు. ఒక్కసారి వచ్చిపోయే మెరుపుతీగ అన్న చందంగా అప్పుడప్పుడూ వచ్చి నాలుగు అవాకులు చవాకులు పేలేసి వెళ్ళిపోతుంటే ప్రజలు చూస్తూ వూరుకోరన్నారు. శేఖర్ రెడ్డి ఇంట్లో సీబీఐ దాడులు జరిగినపుడు తక్షణమే టీటీడీ పదవినుంచి తొలగించిన ఘనత టీడీపీదేనన్నారు. వనజాక్షి గొడవ జరగడం మరలా కాంప్రమైజ్ కావడం అందరికీ తెలిసిందేనన్నారు. పాతచింతకాయపచ్చడి సమస్యలు తెచ్చి లేనిపోని నిందారోపణలు చేయడం వెనుక ఎవరున్నారో తెలపాలన్నారు.

తృణప్రాయంగా కేంద్రమంత్రి పదవులు త్యాగం చేసి పార్ల మెంటులో రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ పోరాడుతుంటే జగన్‌మోహనరెడ్డి ప్రతిపక్షహోదాలో వుండి కేంద్రాన్ని, మోడీని ఒక్కమాట కూడా అన లేదన్నారు. ఇప్పుడు పవన్‌కూడా అదేదోరణిలో వెళుతున్నారన్నారు. చంద్ర బాబు, లోకేష్ లకారణంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న విషయం కనబ డలేదా అని ప్రశ్నించారు. ఇకనుంచైనా పవన్‌కళ్యాణ్ నిరాధార ఆరోపణలు మానుకోవాలన్నారు. ఈసమావేశంలో టీడీపీ శ్రేణులు బైరెడ్డి పోతనరెడ్డి, ననపల పాండురంగారావు, లొడగల కృష్ణ, కోనేటి సురేష్, చింతాడ వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ న్యాయ సలహాదారునిగా రాజ్‌కుమార్


రాజ్‌కుమార్‌ను సత్కరిస్తున్న గొందుశీతారాం, తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖ జిల్లా న్యాయ సలహాదారునిగా నగరానికి చెందిన ప్రముఖ క్రిమినల్ న్యాయవాధి ఎ.రాజ్‌కుమార్‌ను నియమిస్తున్నట్టు ఫోరం జాతీయ సలహాదారులు ప్రొఫెసర్ శాంతాసిన్హా గురువారం ఆదేశాలు జారీచేసినట్టు సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొందు శీతారం తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది రాజ్‌కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంవీ ఫౌండేషన్ అనుబంధ సీఆర్‌పీఎఫ్‌కు మంచి పేరుప్రఖ్యాతులు వుండడమే కాకుండా ఈ సంస్థకు వేలదిగా స్వచ్ఛంధ కార్యకర్తలు వున్నారన్నారు. నిత్యం బాలల హక్కులు, వారి సంక్షేమానికి సంబంధించి అలుపెరగని పోరాటాలు చేస్తున్న సంస్థకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.అనంతరం సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొందుశీతారాం మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ కేంద్ర కార్యవర్గం రాజ్‌కుమార్‌ను న్యాయ సలహాదారునిగా నిమించడం ాలల హక్కుల రక్షణకు మంచి భరోసా నిచ్చిందని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శకుం తల, జిల్లా ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, సభ్యులు హేమాసుందర్, ఎల్లయ్య, బీఎల్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్క్సిజం సోషలిజానికి మరణంలేదు

ద్రావిడ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య చలం


సమావేశంలో మాట్లాడుతున్న చలం

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: మార్క్సిస్ట్ మేధావి, తత్వవేత్త సోషలిజమే ఈసమాజానికి దిక్కూచీ అని నమ్మి 'పెట్టుబడి' అనే మహా గ్రందాన్ని రాసిన కార్ల్ మార్క్స్ మహనీయుడని, మార్క్సిజంసోషలిజం అజరామరమని ద్రావిడ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య చలం అన్నారు. కార్ల్‌మార్క్స్ పెట్టుబడి అనే గ్రంథం మూడు వాల్యూమ్స్ రాసి సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం పౌరగ్రంధాలయంలో మార్క్సిస్ట్ అధ్యయన కేంద్రం అద్వర్యంలో సమకాలీన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్స్ కార్మికనాయకుడని కొందరు అనుకుంటారని, కాని మానవాళి మనుగడకు, సమాజం బాగుపడడానికి ప్రకృతి సంపద ప్రజలందరికీ సమానంగా అందాలని కోరుకున్న మహోన్నత వ్యక్తన్నారు. సమాజంలో ఆర్ధిక అసమానతలు తొలగించడానికి మార్క్స్ పెట్టుబడి గ్రంథం ఒంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఆచార్య చందు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి బాలెపల్లి వెంకటరమణ, సహాయ కార్య దర్శి జెవి ప్రభాకర్, నగర కార్యదర్శి ఎం పైడిరాజు, జెడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైల్వేజోన్‌కు విశాఖ అనుకూలం

ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు ఎస్.ఎస్.శివ శంకర్



పోస్టర్ విడుదల చేస్తున్న శివశంకర్, తదితరులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్ధాల చిరుకాల కోరిక విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై కేంద్రం తక్షణమే పార్లమెంట్ సమావేశాల్లోనూ ప్రకటించాలని ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు ఎస్.ఎస్.శివ శంకర్ డిమాండ్ చేశారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లు పూర్తి అవుతున్న ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన ప్రధాన హామీలు అలాగే ఉన్నాయని అన్నారు. వీటిని నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ఇటు రైల్వే జోన్, అటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తో పాటు మిగిలిన హామీలు నేర వేరకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర నిరాశ కనిపిస్తుందని అన్నారు. రైల్వే జోన్ ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలో విశాఖను మించిన ప్రాంతం లేదని చెప్పారు. రైల్వే జోన్ ప్రధాన కేంద్రం ఏర్పాటు చేయడానికి విజయవాడ, గుంటూరులతో పోల్చి చూస్తే విశాఖపట్నం లో ఖర్చు తక్కువ అవుతుందని అన్నారు. రైల్వే జోన్ పై మొదటి నుంచి మోకాలడ్డుతున్న ఒడిస్సా కూడా నేడు సానుకూలంగా ఉందని చెప్పారు. జోన్‌పై విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో కూడా ఈ పోరాటం కొనసాగలన్నారు. ఈ జిల్లాలో జోన్ ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కోసం స్టిక్కర్ల ద్వారా వినూత్న ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. ఆడిటర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖతో పాటు విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలో ప్రజలకు రైల్వే జోన్ పై అవగాహన కల్పించేందుకు స్టిక్కర్ల ద్వారా ప్రచారం చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికి లక్ష స్టిక్కర్లను ముద్రించడం జరిగిందని చెప్పారు.అనంతరం ఉత్తరాంధ్ర ప్రజల్లో రైల్వే జోన్ పై అవగాహన కల్పించే నిమిత్తం రూపొందించిన స్టిక్కర్లు విడుదల చేసారు. ఈ సమావేశంలో అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోన ప్రకాష్ పాల్గొన్నారు.

మహో... అపచారం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తారు. నివేదిన సమయంలో ఎవరైన బయట వ్యక్తులు గాని చూస్తే ఎన్ని కిలోల ఆరంగింపు వుంటే అన్ని కిలోలు పాతిపెట్టి, అంతకు రెట్టింపు నివేదించడం ద్వారా ప్రాయశ్చితం పొందడం ఆచారంగా వస్తోంది. కాని అది ఇక్కడ జరగ లేదు.

ఎన్నో అనుమానాలు

అసలు ఆ సమయంలో అక్కడ విధులలో ఆలయ ఏఈ ఓతో పాటు పర్యవేక్షకుడు, దుఫదారి, అర్చకులు, పరిచా రకులు, స్థానాచార్యులు, హవల్దారులు విధుల్లో ఉండగా ఆ మహిళ ఎలా గర్భగుడిలోనికి ప్రవేశించిందన్నది అంతు పట్టడం లేదు.దీంతో ఎవరైనా అర్చకుల లోపల ఉంచారా ? లేదా అధికారుల సహకారంతోనే ఆమె ఇలా ప్రవేశించారా ? అన్నదానిపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. గర్భగుడిలో ఆమె జపం చేసుకోవడమేమిటంటూ భక్తులు ఆశ్చర్యానికి గురౌతున్నారు.దుర్గ గుడిలో ఈఓపై చర్యలు చేపట్టినట్లే ఇక్కడ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. స్వామి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించిన వ్యక్తులను దోషులుగా నిలబెట్టాలని కోరుతున్నారు.

ప్రసాదాల కాంట్రాక్ట్ అన్యమతస్తునికి

ఇదిలావుండగా ఆలయ ఆచారానికి విరుద్ధంగా స్వామివారి ప్రసాదమైన లడ్డూ, పులిహోరా తయారీ, నిర్వహణ బాధ్యతలను ఒక అన్యమతస్తునికి దేవస్థానం అధికారులు కట్టబెట్టిన వ్యవహారం కూడా దుమారం రేపుతోంది. ఈ విషయంలో అధికారులకు తెలిసే చేశారా ? లేదా సదరు కాంట్రాక్టర్లు అధికారులను పక్కదోవపట్టించి తప్పుడు డాక్యుమెంట్లుతో కాంట్రాక్టు పొందారా ? అన్నది తెలియరావల్సి వుంది.

ఈవో తీరుపై పలువురు అసంతృప్తి

ఆలయ కార్యనిర్వహణాధికారి కోదూరు రామచంద్రమోహన్ వ్యవహారంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా సింహాచలం దేవస్థానాన్ని అంటిపెట్టుకుంటున్న ఆయన ఇటీవల కాలంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ చాలా కాలం ఈవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఆయన అప్పట్లోనే పలు ఆరోపణలు ఎదుర్కొన్నారని, అయితే తన పలుకుబడితో మళ్లీ సింహాచలం ఈవోగా బదిలీపై వచ్చి ఇక్కడే తిష్ట వేశారని పలువురు అంటున్నారు. ఏళ్ల తరబడి ఇక్కడే వుండడంతో ఆయనకు రాజకీయ నాయకులు,అధికారులు, పలువురు ప్రముఖులతో పరిచయాలు కూడా అధికం అయ్యాయని, ఈ నేపథ్యంలో పరస్పరం సహాయ, సహకారాలు అందించుకుంటున్నారంటూ పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే దేవస్థానం సాంప్రదాయాన్ని మంట గల్పి తమ స్వార్ధ స్వప్రయోజనాలు కోసం పలు అపచారాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

విచారణ చేపట్టాం.: ఈవో

ఈ నెల 12న రాజా భోగ సమయంలో జరిగిన అపచారంపై ఈ ఓ రామచంద్ర మోహన్ స్పందించారు. మహిళ ఎవరు, ఎందుకు అనుమతించారు అన్నదానిపై, సీసీ ఫుటేజీని పరిశీలించామని, ఆ వ్యక్తి రాజభోగ సమయంలో అంతరాలయంలో ఉన్నట్లు గుర్తించామని, విచారణ జరిపి, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అయితే ఈ విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా ? లేదా ? అన్న విషయమై అందరిలో సందిగ్ధం నెలకొంది.

ఇక ఆన్‌లైన్‌లోనే డ్రైవింగ్ లైసెన్స్ సేవలు

ఎన్ఏడీ న్యూస్‌లీడర్: ఇక ఆన్లైన్లో డ్రైవింగ్ లైసెన్సు సంబంధించిన సేవలన్నీ ఆన్లైన్ లో లభిస్తాయని విశాఖ ఉప రవాణా కమిషనర్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు .ఈ ప్రగతి ప్రక్రియ వర్షన్ మూడుగా సేవలు అందుబాటులోకి వచ్చాయని పాత పద్ధతి వినియోగంలో లేదని సూచించారు కొత్త విధానంలో ఆధార్ కార్డు తప్పనిసరని ,రూపు లేదా క్రెడిట్ కార్డుల ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు పే యు గేట్ వే ద్వారా చెల్లింపులు ఇక అనుసంధానం కాలేదన్నారు .ఆమక్స్ డ్రైవర్స్ క్లబ్ కార్డులు పాత డెబిట్ కార్డులు (సివివి లేని కార్డు నెల ,ఏదాది లేనివి) ఉన్నట్లయితే వన్ టైం పాస్వర్డ్ (ఓటీపీ)సెల్ఫోన్కు సమాచారం వస్తుంది అందువల్ల బ్యాంకుకు అనుసంధానం చేసిన ఫోన్ తప్పక కలిగి ఉండాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్సు సంబంధించిన సేవలు వినియోగదారుల సేవా కేంద్రాలు (సి ఎస్ టి) ప్రజలు పొందవచ్చని వెల్లడించారు లెర్నర్ లేదా శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు పరీక్షకు హాజరయ్యే వారు నిర్దేశించిన తేదీ సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు .

సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ : టీడీపీ ప్రభుత్వం పేద ప్రజలకు చేయూతనిచ్చే విదంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగ తీసుకు వెళ్లాలిసిన బాధ్యత మనం దరిపైనా వుందని 41వ వార్డు అ ధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు కార్యకర్తలకు సూచించారు కార్య క్రమంలో మాజీకార్పొరేటర్ విర లక్ష్మి, కార్తిక్ కుట్ట , నగల అప్పల రాజు, బి.శ్రీను, రమణ , జి. శ్రీను , పైడిరాజు ,పి.అప్పలరాజు , సుధ కార్యకర్తలు పాల్గొన్నారు

24,25 తేదీల్లో మొజాయిక్ సాహిత్య సంస్థ వార్షికోత్సవం


పోస్టర్ విడుదల చేస్తున్న సభ్యులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: సాహిత్య సాంస్కృతిక కార్యచరణ చేస్తున్న సాహిత్య వేదిక మొజాయిక్ సాహిత్య సంస్థ ఈ నెల 24, 25వ తేదీన 15వ వార్షికోత్సవ వేడుకలు విశాఖ పౌరగ్రంధాలయంలో నిర్వహించనున్నట్లు సాహితి వేత్త రామతీర్థ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మొజాయిక్ సాహిత్య పురస్కారం తొలిసారిగా ప్రముఖ కథా, నవలా రచయిత, బాహు పురస్కృత సాహిత్య కృషికి ప్రతిబింబం అయిన సయ్యద్ సలీంకు 24వ తేదీన జరగనున్న కార్యక్రమంలో ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన సాహిత్య సాంస్కృతిక, సామాజికోత్సవం, జషన్ ఎ సలీంగా మొజాయిక్ సంస్థ రెండు రోజుల పాటు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ఆర్ స్వామి, పి.జయశీలరావు, జగద్ధాత్రి తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ 12వ తరగతి

ప్రశ్నాపత్రం లీక్

(మొదటి పేజీ తరువాయి)

పరీక్ష కాగా నిన్ననే పేపర్ బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి మనీశ్ సిసోడియా దీనిపై స్పందించారు. అకౌంటెన్సీ పేపర్ లీకైనట్లు తనకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. దీనిపై దర్యాప్తుకు ఆదేశించినట్లు వెల్లడించారు. సీబీఎస్ఈ నిర్లక్ష్యం వల్ల కష్టపడి చదువుకున్న విద్యార్థులు ఇబ్బంది పడొద్దని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిసోడియా ట్వీట్ చేశారు. పేపర్ లీకేజీపై దర్యాప్తు చేయాలని డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధికారులను ఆదేశించారు.

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం
బ.చతుర్దశి సా. 6:18 వరకు
శతభిషం సా. 6:34 వరకు
వర్జ్యం రా. 1:13 నుండి 2:53 వరకు
దు.ము.ప. 8-20 నుండి 9-27 వరకు
పు.దు.ము. మ. 12-23 నుండి 1-21 వరకు
రా.కా.ప.10-28 నుండి 12-11 వరకు

ఈ ఫలితాలు దేనికి సంకేతం

ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాలలో మాత్రం అవి కాంగ్రెస్‌ను, బీజేపీని ఢీకొనేందుకు సిద్ధంగా ఉన్నాయి. రెండు జాతీయ పార్టీలు పరస్పరం తలపడి పంచుకునేవి చాలా తక్కువ. మిగతా రాష్ట్రాలలో బలమైన పునాది గలవి ప్రాంతీయ పార్టీలే. బీజేపీ పట్ల దేశవ్యాప్తంగా వ్యతిరేకత ప్రబలి ఉండటం, కాంగ్రె స్ పార్టీ చరిత్రలో ఏనాడూ లేనంతగా అత్యంత బలహీనంగా ఉండటం ప్రాంతీయ పార్టీలకు కలిసివచ్చిన అవకాశం. జాతీయ పార్టీలు సొంతంగా అధికారం చేపట్టే పరిస్థితి 2019 ఎన్నికల తరువాత ఉండకపోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని ఉప ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయరంగంలో రాబోయే మార్పులను సూచనప్రాయంగా వెల్లడించాయి. ఈ రాష్ట్రంలో జరిగిన గోరఖ్‌పూర్, ఫూల్‌పూర్ లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు పరాజయం పొందగా, మాయా వతి నేతృత్వంలోని బీఎస్పీ మద్దతుతో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నేపథ్యంలో యోగీ ఆదిత్యనాథ్ లోక్‌సభకు రాజీనామా చేయడం వల్ల గోరఖ్‌పూర్ స్థానానికి ఉపఎన్నిక జరుపవలసి వచ్చింది. గత ఐదు పర్యాయాలుగా ఈ స్థానం సంఘపరివార్ శక్తులకు కంచుకోటగా గుర్తింపు పొందింది. యోగీ ఆదిత్యనాథ్ ఈ స్థానం నుంచి 2014లో మూడు లక్షల మెజార్టీతో గెలుపొందారు. యోగీ ఆదిత్యనాథ్‌కు ప్రధాని మోదీ తర్వాత అంతటి బలమైన నాయకుడిగా దేశవ్యాప్తంగా పేరుంది. సంఘపరివార్ సిద్ధాంతాలకు ప్రతీకగా ఆయన పేరు తెచ్చుకున్నారు. యోగీ ఆదిత్యనాథ్ సొంత స్థానమైన గోరఖ్‌పూర్‌లో బీజేపీ ఓటమి పాలుకావడం సంచల నాత్మకమైంది. యూపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న కేశవ్ ప్రసాద్ మౌర్య లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయడం వల్ల ఫూల్‌పూర్‌లో ఉప ఎన్నిక జరిగింది. గత ఎన్నికలలో ఈ స్థానంలో మౌర్య మూడు లక్షల మెజార్టీతో గెలిచారు. ఈ స్థానం లో కూడా ఉపఎన్నికలలో బీజేపీ పరాజయం పొంది సమాజ్‌వాదీ పార్టీ విజయబావుటా ఎగురవేసింది. దేశ వ్యాప్తంగా రాజకీయ పునరేకీకరణపై చర్చ సాగుతున్న తరుణంలో యూపీలోని రెండు బలమైన పార్టీలు సమాజ్‌వాదీ, బీఎస్పీ ఏకతాటిపై నిలిచి బీజేపీతో తలపడి విజయం సాధించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. 2019 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఏకం కావడానికి ప్రాంతీయ పార్టీలకు ఈ ఫలితాలు ఉత్సా హాన్నిస్తాయి. బీహార్ ఉప ఎన్నికలలో ఆయా పార్టీలు తమ స్థానాలను కాపాడుకోగలిగాయి. ఆర్జేడీ జేడీయూతో విడిపోయిన తర్వాత ఒంటరిగా పోటీచేసి తన స్థానాలను కాపాడు కోగలుగడం విశేషం. 2014 లోక్‌సభ ఎన్నికలలో మోదీ ప్రభంజనం మూలంగా యూపీలోని ఎనభై లోక్‌సభ స్థానాల్లో 71 బీజేపీ గెలుచుకోగలిగింది. బీజేపీ మిత్రపక్షం రెండు సీట్లు గెలుచుకున్నది. సమాజ్‌వాదీ పార్టీ ఐదు స్థానాలే గెలుచుకోగలిగింది. బీఎస్పీకి ఒక్కస్థానం కూడా రాలేదు. నాడు యూపీలో అధికారంలో ఉన్న అఖిలేశ్ యాద వ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ కాంగ్రెస్ తో పొత్తుపెట్టుకున్నది. యూపీలో కాం గ్రెస్ బలమైన పార్టీ కాదు గనుక ఈ పొత్తు పెద్ద గా ఫలితాన్నివ్వలేదు. యూపీలో గట్టి పునాది కలిగి ఉన్న మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ విడిగా చేసి ఘోర పరాజయాన్ని పొందింది. ఢిల్లీకి దారి యూపీ నుంచే ఉంటుందనే అభిప్రాయం ఉన్నది. 2019 ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనుకుంటే ఎనభై సీట్లున్న యూపీలో ఆ పార్టీని దెబ్బకొట్ట దం ప్రధానం. బద్ధశత్రుత్వం గల సమాజ్‌వాదీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ ఏకం కాగలవా అనే అనుమానాలు ఉండేవి. కానీ తాజా ఉప ఎన్నికలలో ఎస్పీ అభ్యర్థులకు బీఎస్పీ మద్దతు ఇచ్చింది. ఇందుకు ప్రతిగా బీఎస్పీ రాజ్యసభ అభ్యర్థికి ఎస్పీ మద్దతు ఇచ్చేవిధంగా అంగీకారం కుదిరింది. మాయావతి ఆలస్యంగా మద్దతు ప్రకటించినప్పటికీ, బీఎస్పీ ఓట్లు ఎస్పీకి బదిలీ కావడం విశేషం. రామ జన్మభూమి ఉద్యమం ఉచ్ఛస్థాయిలో ఉన్నప్పుడు 1993లో కాన్షీరామ్ నేతృత్వంలోని బీఎస్పీ ములాయం నాయకత్వంలోని సమాజ్‌వాదీ పార్టీతో పొత్తుపెట్టుకున్నది. ఈ రెండీటి కలయిక మూలంగా బీజేపీ ఓడిపోయింది. కానీ పొత్తు ఎంతోకాలం నిలబడలేదు. అప్పట్లో ములాయంకు మాయావతికి పొసగకపోయేది. ఇప్పుడు సమాజ్‌వాదీ పార్టీ సారథ్యం చేపట్టిన అఖిలేశ్ మాయావతిని బహెన్‌జీ అని సంబోధిస్తారు. అయినప్ప టికీ 2019 సార్వత్రిక ఎన్నికలలో ఈ రెండూ పొత్తు పెట్టుకుంటాయని కచ్చితంగా చెప్పలేము. తాజా ఉప ఎన్నికలు ఇటువంటి పొత్తు సాధ్యం కావచ్చుననే ధీమాను బీజేపీయేతర పార్టీలకు కలిగిస్తున్నది. బీజేపీ తన మిత్రపక్షాలతో కలిసి 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నట్టు చెప్పుకుంటున్న ది. కానీ ఆ మిత్రపక్షాలు ఎప్పటికీ బీజేపీతో ఉండేవికావు. అసోం తదితర ఈశాన్య రాష్ట్రాల్లో గెలిచినా దాన్ని బలంగా చెప్పుకునే పరిస్థితి లేదు. కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు కొన్ని చిన్న రాష్ట్రాలలో బీజేపీ, కాంగ్రెస్ ముఖాముఖి తలపడుతున్నాయి. బీజేపీ పట్ల దేశంలో వ్యతిరేకత ఉన్నప్పటికీ, బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఏ మేర ఉపయోగించుకోగలదనేది చెప్పలేని పరిస్థితి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాలలో మాత్రం అవి కాం గ్రెస్‌ను, బీజేపీని ఢీకొనేం దుకు సిద్ధంగా ఉన్నాయి. రెండు జాతీయ పార్టీలు పరస్పరం తలపడి పంచుకునేవి చాలా తక్కువ. మిగతా రాష్ట్రాలలో బలమైన పునాది గలవి ప్రాంతీయ పార్టీలే. బీజేపీ పట్ల దేశవ్యాప్తంగా వ్యతిరేకత ప్రబలి ఉండటం, కాంగ్రె స్ పార్టీ చరిత్రలో ఏనాడూ లేనంతగా అత్యంత బలహీనంగా ఉండటం ప్రాంతీయ పార్టీలకు కలిసివచ్చిన అవకాశం.

సంస్కరణల బండారాన్ని బయటపెట్టిన ఐఎల్‌ఓ నివేదిక

'గ్లోబల్ ఎంప్లాయిమెంట్ & సోషల్ ఔట్‌లుక్' (ప్రపంచ ఉపాధి, సాంఘిక దృక్కోణం) 82 పేజీల వార్షిక నివేదిక. దీన్ని అధ్యయనం చేసే వారు/చేయ గోరే వారు ఒక విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. దీన్ని తయారు చేసే అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) తన సభ్య దేశాలిచ్చే గణాంకాలు ఆధారంగానే దీన్ని తయారు చేస్తుంది. అయితే వాటిని స్వంత కళ్లద్దాలతో పరిశీలిస్తుందనుకోండి! ప్రతీ సంవత్సరం ఫిబ్రవరిలో ఆ ముందు సంవత్సరం ఉపాధి సూచికలపై తన నివేదికలో పేర్కొంటుంది. ఈ నివేదిక భౌగోళిక ప్రాంతాల వారీగా ప్రపంచాన్ని విడగొట్టుకుని, వాటి ఆర్థిక స్తోమత వారీగా విడగొట్టి దేశాలను విశ్లేషిస్తుంది. భౌగోళిక విభజనలో ఆఫ్రికా దేశాలు, అమెరికా దేశాలు, అరబ్బు దేశాలు, ఆసియా పసిఫిక్ ప్రాంతం దీన్లో మధ్య ఆసియా, తూర్పు ఆసియా, దక్షిణాసియా పరిశీలన జరిగింది. ఆర్థిక స్తోమత గురించి చర్చించేటప్పుడు అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పరిశీలించడంతో పాటు, నూతనంగా పెల్లుబుకుతున్న దేశాలను (ఎమర్జింగ్) రెండుగా విభజించి పరిశీలన చేసింది ఐఎల్‌ఓ అవి (1) క్రింది మాధ్యమిక ఆదాయ దేశాలు (2)పై మాధ్యమిక ఆదాయ దేశాలు. అభివృద్ధి చెందిన దేశాల్లో రష్యా ఉండగా మన దేశం తప్ప మిగిలిన 'బ్రిక్స్'లో భాగస్వాములందరూ (బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా)పై మాధ్యమిక ఆదాయ దేశాల్లో ఉన్నాయి. మన దేశం మాత్రం అంగోలా, కాంగో, కెన్యా, పాకిస్థాన్, శ్రీలంకల సరసన (54 దేశాల్లో) క్రింది మాధ్యమిక ఆదాయ దేశాల్లో ఉంది. నివేదిక అధ్యయనం చేసేటప్పుడు ఈ నేపథ్యం మన గమనంలో వుండాలి. పైగా ఇది ప్రపంచం మొత్తాన్ని దృష్టిలో పెట్టుకుని చేసిందే తప్ప భారతదేశం కోసం కాదు.


ఈ మొదటి పేరా చదివిన తర్వాత ఎవరికైనా ఒక సందేహం రావడం సహజం. భారత ఆర్థిక వ్యవస్థ 'పెల్లుబుకుతున్న ఆర్థిక వ్యవస్థ' అనీ, చైనా, ఇండియాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకుబోయేవని తాజాగా గత నెల్లో దావోస్‌లో 'వాళ్ళందరూ' పొగిడినప్పుడో, లేదా సులభతర వ్యాపార పద్ధతులు (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) అవలంబించే దేశాల్లో మన సంఖ్య కొద్దిగా ముందుకు జరిగినప్పుడో (అంటే కార్మికులపై భారాలు పెరిగినప్పుడు) ఉబ్బి, తబ్బిబ్బైన మోడీ చంకలు గుద్దుకుని అనేక వరాలు ప్రకటించారు. మన పాలకులు పండగజేసుకోవడం చూస్తూనే ఉన్నాం. దీనికి కారణం తేలిగ్గానే అర్థం చేసుకోవచ్చు. మనతోపాటు ఉన్న 54 దేశాల్లో ఏ ఒక్కటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంత దేశాలు కూడా కావు. భారతదేశమంత పెద్ద మార్కెట్ కోసం వెంపర్లాడే సామ్రాజ్యవాద దేశాలు మన పాలకులను మచ్చిక చేసుకోవడంలో భాగమే పై ఉబ్బేయటాలు, ఉబ్బిపోవడాలూను అని కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి. 2010 నుండి నేలచూపులు చూస్తున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2017లో స్వల్పంగానైనా (0.4శాతం) పైకి జరిగిందని ఐఎల్‌ఓ గుర్తించింది. ప్రపంచ ఉపాధి సూచికలు ఏ విధంగా ఉన్నాయో ఐఎల్‌ఓ పరిశీలనలో కీలకమైంది. మెరుగైన ఉపాధి (డీసెంట్ వర్క్) ఏ మేరకుందో, పనిచేస్తున్న వారి పేదరికం (వర్కింగ్ పావర్టీ) ఎలా ఉందో, దుర్బల ఉపాధి (వల్నరబుల్ ఎంప్లాయిమెంట్) ఏ విధంగా ఉందో ఐఎల్‌ఓ పరిశీలనలో కీలకం. దీంతోబాటు సాంఘిక పరిస్థితి ఏ విధంగా వుందో, దాని ప్రభావం ఉపాధి ఏ మేరకుందో కూడా ఈ నివేదిక పరిశీలిస్తుంది.



ఆర్థిక పరిస్థితి తెప్పరిల్లినా మెరుగైన ఉపాధి 2016 కంటే 2017లో ప్రపంచ ఆర్థిక పరిస్థితి స్వల్పంగా మెరుగైనా (3.2 నుండి 3.6) ఉపాధి అవకాశాల నిజసంఖ్యలు పడిపోతూనే ఉన్నాయి. అంటే శాతాల్లో పెరిగినట్టు కనపడ్డా నిజ సంఖ్యలో అటు నాణ్యమైన ఉపాధి నుండి నిరుద్యోగుల సంఖ్య దాకా పెరుగుతూనే ఉన్నాయి. అందుకే నిదానంగా జరిగే వృద్ధి దాదాపు నిత్య నూతనంగా మారిందని ఐఎల్‌ఓ నివేదిక పేర్కొంది. దీనికి కారణాలను వివరిస్తూ ఆర్థిక పరిస్థితి మందగించడంలో కనీస స్థాయికి దిగజారిన స్థూల స్థిరపెట్టుబడి కూడా ఒక కారణమౌతున్నది. అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు దూసుకుపోతున్నా కార్పొరేట్ లాభాలు పెరుగుతున్నా, పెట్టుబడులకు అవసరమైన విధానాలను ప్రభుత్వాలు అవలంబిస్తున్నా పెట్టుబడులు పెరగట్లేదని నివేదిక పేర్కొంది. ఆదాయాల్లోనూ, సంపదలోను పెరుగుతున్న వ్యత్యాసాలు కూడా దీనికి కారణమౌతున్నాయని కూడా ఐఎల్‌ఓ పేర్కొంది. ఎందుకంటే ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతే వాళ్ళ కొనుగోలు శక్తి కూడా పడిపోతుంది. దాంతో వాళ్ళు కొనే సరుకులు తగ్గిపోతాయి. దాంతో లాభాలు తగ్గిపోవడంతో పెట్టుబడులు తగ్గిపోతాయి. దాంతో ఉపాధి తగ్గిపోతుంది. ఇది ఒక విష వలయం.

ఇక్కడొక విషయం మనం గుర్తించాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండటమో, తిరోగమనంలో ఉండటమో వల్ల ఈ నాసిరకం ఉపాధి పెరుగుతోందని ఐఎల్‌ఓ పేర్కొనగా, మన దేశంలో దీనికి భిన్నం. ఆర్థికాభివృద్ధి ఉరుకులు పెడ్తోందని ఇటు పాలకులు, అటు అంతర్జాతీయ సంస్థలు పేర్కొంటున్నా కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికుల సంఖ్య కోట్లలో పెరుగుతోంది. మన పెట్టుబడిదార్ల లాభాల రేటు పెంచడంలో అంటే అదనపు విలువ రేటు పెంచడంలో ఈ దుర్బల ఉపాధి బ్రహ్మాండంగా ఉపయోగ పడుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మొత్తం మీద 2017లో 30 కోట్ల మంది కార్మికులు దుర్భర దారిద్ర్యంలో ఉన్నారని, ఇతర సాధారణ పేదలతో కలిస్తే ఈ సంఖ్య 70కోట్లకు పెరుగుతుందని ఐఎల్‌ఓ పేర్కొంది. ఇది చాలా తక్కువ సంఖ్య అని మనకు తెలియంది కాదు. ఎందుకంటే, రోజుకు రూ.20 కూడా ఖర్చు చేయలేని భారతీయులు 77 కోట్ల మంది వున్నారని 2005లో డాబబ అర్జున్ సేన్ గుప్తా కమిటి తేల్చిన విషయం మనకు తెలిసిందే కదా! ఈ లెక్కన 2030 నాటికి భరించదగ్గ అభివృద్ధి లక్ష్యాలను (స్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) అందుకోవడం కష్టమని ఐఎల్‌ఓ నివేదిక పేర్కొంది.

బుద్ధుడు సందేశాలు



దేవదత్తుని తిరుగుబాటు

సదాచారాన్ని అనుష్టిస్తూ మీకంటే పెద్దవారిని, అధికులను గురువులుగా భావించాలి. మీ ప్రవర్తన అందుకు విద్ధంగా ఉంది. దానివలన సంఘం అభివృద్ధి కుంటుపడుతుంది. బౌద్ధ మతం పట్ల ప్రజలు విముఖులవుతారు. మీరంతా బాగా ఆలోచించి, భవిష్యత్తులో మరింత మర్యాదగా ప్రవర్తించండి."

దేవదత్తుని తిరుగుబాటు

యశోధర సోదరుడైన దేవదత్తుడు బుద్ధుని శిష్యుడై సంఘంలో చేరినప్పుడు సిద్ధార్థునికి లభించే గౌరవ సన్మానాలు తనకు కూడా లభిస్తాయని ఆశించాడు. కాని అతని మనోరథం నెరవేరలేదు. తత్ఫలితంగా అతని మనస్సులో అసూయాద్వేషాలు అంకురించాయి. బుద్ధుని కంటే తాను అధికుడనని నిరూపించడానికి బుద్ధుని నియమాలను తప్పుబట్టాడు. అవి మరీ సరళంగా ఉన్నాయని నిందించాడు. తర్వాత దేవదత్తుడు రాజగృహం వెళ్ళి బింబిసార చక్రవర్తి కుమారుడైన అజాత శత్రువు యొక్క ఆశ్రయాన్ని సంపాదించాడు. అభిమానాన్ని పొందాడు. దేవదత్తుని కోసం అతడు ఒక క్రొత్త విహారాన్ని నిర్మించాడు. కొత్త మత శాఖను స్థాపించాడు. కఠిన నియమాలు, శరీరాన్ని శుష్కింపచేసే కఠోర వ్రతాలు చేసేటట్లు శిష్యులచేత వాగ్దానం చేయించాడు. కొంతకాలం తర్వాత బుద్ధుడు రాజగృహం సందర్శించి, వేణు వన విహారంలో విడిది చేశాడు. అప్పుడు దేవదత్తుడు బుద్ధుని చూడడానికి వెళ్ళి తాను విధించిన కఠోర నియమాలవల్ల మనిషి మరింత పవిత్రుడవుతాడని, వాటికి తన ఆమోదం తెలుపవలసిందని అర్థించాడు. దేవదత్తుడు ఇంకా ఇలా చెప్పాడు. "ఈ శరీరం 32 అంశాల కలయికతో ఏర్పడింది. దానికి దైవిక లక్షణాలు ఏవీ లేవు. పాపంలో రూపు దిద్దుకొని పాపంలో పుడుతుంది. అది శాశ్వతంగా ఉండేది కాదు. బాధలకు గురియై, క్షీణించి, నశించడం దాని స్వభావం. గత జన్మలలో చేసిన కర్మల ఫలితాన్ని మోసే భాండమే ఈ దేహం. అది పాపాలకు నిలయం. వ్యాధులకు మూలం. దాని అవయ వాలు స్రవించే రసాలు రోత పుట్టిస్తాయి. మరణంతో అది అంతమవుతుంది. శ్మశానమే దాని గమ్య స్థానం. ఈ శరీరం అటువంటిది కాబట్టి దాన్ని అసహ్యకరమైన కళేబరంలోనే చూడాలి. శ్మశానాల్లోనూ, చెత్తకుప్పల్లోనూ లభించే పాత గుడ్డలనే దానికి తొడగాలి." - అది విని బుద్ధుడిలా సమాధానం చెప్పాడు. "నిజమే. ఈ దేహం మలినమైనదే. అశాశ్వతమై, శ్మశానంలో అంతమయ్యేదే. పంచభూతాలలో కలిసిపోయ్యేదే. అయితే అది కర్మ భాండమైనందున, దాన్ని చెడునుంచి మళ్ళించి సత్య ధర్మాలకు నిలయంగా మార్చగల శక్తి మానవునికి ఉంది.

దిన ఫలాలు

శుక్రవారం -16-3-2018

మేషం: నూతనోత్సాహంతో చేపట్టిన పనులు చక్కబెడతారు. ఆర్థికంగా ప్రగతి సాధిస్తారు. విద్యార్థులు నూతన విద్యావకా శాలను దక్కించుకుంటారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుంది.

వృషభం: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కొన్ని విషయాల్లో అధిక శ్రమ తప్పదు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. స్వల్ప లాభాలు పొందుతారు.

మిథునం: ఆర్థికపరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో ఆదరణ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో కలిసి విందువినోదాలు పాల్గొంటారు.

కర్కాటకం: బంధువులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభాకార్యాల ప్రస్తావన వస్తుంది. నూతన మిత్రులు పరిచయవుతారు. కొత్త వ్యాపారాలకు శ్రీకారం.

సింహం: చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా జీవితభాగస్వామి సహాయంతో అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీర్చగలుగుతారు.

కన్య: ఆర్థికపరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు స్థానచలనం ఉండొచ్చు.

తుల: దూరప్రాంతాల నుంచి అందిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

వృశ్చికం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. స్థిరాస్తి వ్యవహరాలు కొలిక్కి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

ధనస్సు: ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగిస్తుంది. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. అనారోగ్య సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

మకరం: ప్రయాణాలలో తొందరపాటు తగదు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తిచేస్తారు.

కుంభం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన ఆభరణాలు, వస్తువులు కొనుగోలు.

మీనం: కుటుంబంలో సమస్యలు ఎదురైనా జీవితభాగస్వామి సహాయంతో ముందుకు సాగుతారు. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా పూర్తిచేస్తారు. శ్రమ పెరుగుతుంది.

ఆరోగ్యం




మునగ తింటున్నారా!

రుచిలోనూ, పోషకాలను అందించడంలోనూ మునగే మేటి. దానిలోని మరిన్ని ప్రత్యేకతలు, ప్రయోజనాలను తెలుసుకుంటే ఇంకా ఇష్టంగా తినేయొచ్చు కదా! మరింకెందుకాలస్యం చదివేయండి.

మహిళలు గర్భం దాల్చినప్పుడు మునగను తప్పనిసరిగా తీసుకోవాలి. దీనివల్ల ప్రసవానికి ముందు, తరవాత వచ్చే ఎన్నో సమస్యలు దూరంగా ఉంటాయి. పాలు బాగా పడతాయి. దీని ఆకులు, పూలకు యాం టీబ్యాక్టీరియల్ గుణాలున్నాయి. వీటిని ఆహారంగా తీసుకుంటే విటమిన్ సి అధికమోతాదులో శరీరానికి అందుతుంది. ఫలితంగా ఇన్ఫెక్షన్లు దరిచేరవు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు అదుపులో ఉంటాయి.

- ఆరోగ్యకరమైన ప్రొటీన్‌లు, ఖనిజాలు మునగలో అధిక మోతాదులో లభిస్తాయి. దీనిలోని క్యాల్షియం, ఐరన్, ఇతర విటమిన్‌లు ఎముకలు బలంగా మారేందుకు తోడ్పడతాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పిల్లల్లో ఎముక సాంద్రత పెరుగుతుంది.
- మునగాకు, కాయలు రక్త శుద్ధికి తోడ్పడే గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా మధుమేహ బాధితులు మునగ ఆకులకు ఆహారంలో ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. పిత్తాశయం పనితీరు మెరుగుపడుతుంది.
- గొంతునొప్పి, దగ్గు, గొంతులో ఏదో అడ్డుపడ్డట్లు అనిపించడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నప్పుడు వేడివేడిగా ఒక కప్పు మునగ సూప్ తాగి చూడండి. ఈ సమస్యలన్నీ ఇట్టే తొలగి పోతాయి. శ్వాసకోస ఇబ్బందులతో బాధపడేవారు మునగాకు, మునక్కాయలను తరచూ తీసుకుంటే మంచిది. మునగ శరీరంలోని వ్యర్థాలను శక్తిమంతంగా బయటకు పంపిం చగలుగుతుంది.

చరిత్రలో మార్చి 16



లూయిస్ బ్రెయిల్: (జనవరి 4, 1809 కూవ్రే - జనవరి 6, 1852 పారిస్, ఫాన్సు పీన్‌తోన్ ఫారిస్), తల్లి దండ్రులు - మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెన్ బ్రెయిలీ ప్రెంచ్ విద్యావేత్త మరియు సృష్టికర్త, ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయి బ్రెయిల్.

బాల్యం, విద్యాభ్యాసం: 1809వ సంవత్సరం జనవరి 4న ఫారిస్ దగ్గరలోని కూవ్రే గ్రామంలో జన్మించి లూయీ బ్రెయిల్ తల్లి మోనిక్ బ్రెయిల్, తండ్రి సైమన్‌రెన్ బ్రెయిల్ దంపతుల ద్వితీయ సంతానం. మూడేళ్ళ ప్రాయంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన నాల్గవ ఏట పూర్తిగా అంధత్వం అలుముకుంది. కుటుంబరీత్యా కడు పేదరికంలో ఉన్న సైమన్ బ్రెయిల్ వృత్తిరీత్యా గుర్రపు డెక్కలు కుట్టుకునే చర్మకారుడు. ఒక దినాన కార్యోన్ముఖుడై వున్న తండ్రి వద్దకు బుడిబుడి నడకల బోసినవ్వుల చిన్నారి లూయీ బ్రెయిల్ వచ్చి తన తండ్రి ఉపయోగించిన పరికరాలతో ఆడసాగాడు. ప్రమాదవశాత్తు టంకాని కంటికి గుచ్చుకొని చూపు కోల్పోయాడు. అల్లారుముద్దుగా పెంచు కున్న తమ నోముల పంటను అంధకారము అలుముకుందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారు. అనతికాలంలోనే శోకతప్త హృదయులైన తల్లి దండ్రులు పుట్టెడు దు:ఖంలో ఉంటూ కూడా తమ బిడ్డకు ఉజ్వల భవిష్య త్తును ఇవ్వాలని విద్యాభ్యాసమునకై ఉపక్రమించారు. 1784లో వాలెంటైన్ క్యూల్ ప్రారంభించిన అంధుల పాఠశాలలో లూయీ బ్రెయిల్‌ను జాయిన్ చేసారు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభా సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి అప్పటికి అమలులో వున్న లైన్ టైప్ పద్ధతిలో చదువుకొని 17 సంవత్సరాల వయసులోనే అదే పాఠశాలలో ప్రొఫెసర్‌గా నియమింపబడ్డాడు.

అంధుల లిపి కోసం కృషి : పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రిళ్ళు అం ధులు తేలికగా చదవగలిగే, వ్రాయగలిగే లిపి తయారీ కోసం కృషి చేసే వాడు. అంధులకు పుస్తకాలు ప్రింట్ చేయడానికి అంతవరకూ వున్న విధా నాలు బ్రెయిల్‌కు లోపభూయిష్టంగా కనబడ్డాయి. అంధులకు చూసే అవ కాశం లేదు కనుక ప్రింటింగ్ విధానం స్పర్శపై ఎక్కువ ఆధారపడి ఉండాలని గమనించారు. ఆ అక్షరాలు సన్నని గీతలుగా కాకుండా చుక్కలు చుక్క లుగా ఉండడం వలన ఎక్కువ ప్రయోజనం ఉంటుందని భావించాడు. 1821 లో చార్లెస్ బార్బియల్ అనే సైనికాధికారి తన సైనికులకు చీకట్లో కూడా తన సందేశాలు గుర్తించే విధంగా పన్నెండు ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఆశ్రితరక్షాపరాయణుడగు శ్రీ వేంకటేశ్వరస్వామివారికి మధ్యాహ్నికారాధనము జరిగిన పిదప శ్రీ మలయప్ప స్వామివారు తిరుచ్చిలో వేంచేసి మహాప్రదక్షిణముగా సకల పరివారములతో ఏకాంగి మతము ముందుకు వేంచేయుదురు. తరువాత ఉభయనాంచార్లు మరియొక తిరుచ్చిలో వేంచేసి అప్రదక్షిణముగా శ్రీస్వామివారి ఎదుటకు వేంచేయుదురు. జియ్యంగారువారికి పౌరాణికులకు తిరుపరిపట్టం కట్టెదరు. పౌరాణికులు పురాణమును చదువుదురు. జియ్యంగారు వారు, ఉభయనాంచార్ల వద్ద నుండి శ్రీమలయప్పస్వామివారి మీదుగా శ్రీస్వామివారి వెనుకకు మూడు పూలచెండ్లు వేయవలయును. అందుమీద శ్రీస్వామివారు వెనుకకు కొంచెము దూరము వెళ్ళెదరు. తరువాత ప్రబంధపారాయణం సంగీతము వగైరాలతో యథాప్రకారము వేంచేయుదురు. ఈ ప్రకారము మూడు పర్యాయములు జరుగును. పురాణము పూర్తి అగును. పిమ్మట క్రమముగా శ్రీస్వామివారికి ప్రదక్షిణముగా ఉభయ నాంచార్లు ఎడమ పార్శ్వమునకు వేంచేసెదరు. పిమ్మట శ్రీవారు శ్రీభూదేవులు పుష్పమాలికలను మార్చు కొనెదరు. పిమ్మట ఏకాంగికి, పౌరాణికులకు మర్యాదలు జరుగును. శ్రీవారు తాయార్లు కల్యాణమండపమును వేంచేయుదురు.

రథసప్తమీ ఉత్సవము

ఆశ్రితమనోరథపరిపూరణ కాముడై (తిరుమల) శ్రీవేంకటశైలము నందు అర్చావతారముగా నవతరించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారికి ప్రతి సంవత్సరము మాగ శుద్ధసప్తమి శుభదినమున రథసప్తమి వర్షయుక్తములగు ఉత్సవములు జరుగును.

ఆ రథసప్తమీ దినమున అరుణోదయ కాలమునకు ప్రాత:కాలారాధనము పూర్తి అయి శ్రీమలయప్పస్వామివారు, ఆలయము నుంచి వాహన మండపమునకు వేంచేసి సూర్యప్రభ వాహనము నధిష్టించి వజ్రకవచాద్యలంకార భూషితులై సర్వ పరివారములతోటి వేంచేయుదురు. శ్రీస్వామివారు ఉత్సవములో వాయువ్య భాగమునకు వేంచేయు సమయమునకు సహస్రకిరణుడగు సూర్యుడు, భీషోదేతి సూర్య, అను వేదశాసన ప్రకారము ఉదయించి తన సహస్రకరములను శ్రీస్వామివారి వజ్రకవచాలంకృతమగు పాదారవిందముల యందు అర్పించును. ఈ వైభవమును సేవించుటకు వేలాది ప్రజలు అధికారులు నిర్నిమేషులై సేవించి అవాఙ్మానసగోచరమగు యానందమును పొంది పరస్పరము అమందానంద విశేషములను వాకొనుచు ఉత్సవములో పాల్గొనెదరు. అంత శ్రీస్వామి వారు ఆ ఉత్సవములో వాహన మండపమునకు వేంచేయుదురు. అచ్చట ఆ ఉత్సవములో వాహన మండపమునకు వేంచేయుదురు. అచ్చట శ్రీవారు ఆ వాహనమును వీడి తమ ప్రేమ పాత్రమగు శేషవాహనమునధిష్టించి సమస్త పరివారములతో చతుర్వీథులలో ఉత్సవమును జరుపుచు తిరుగ వాహనమండపమునకు వేంచేయుదురు. అచ్చట శ్రీవారు ఆ వాహనమును వదలి వేదమయమగు గరుత్మంతుని యధిష్టించి చతుర్వీథులలో ఉత్సవముతో తిరుగ వాహనమండపమునకు వేంచేయుదురు. అచ్చట శ్రీవారు ఆ వాహనమును విడనాడి తమ త్రేతావతార ప్రేమపాత్రమగు హనుమద్వాహనమునధిష్టించి సకల పరివారములతో ఆనంద పూర్ణులగు భక్తజనముతో చతుర్వీథుల ఉత్సవమునకు వేంచేసి తిరుగ వాహనమండపమునకు వేంచేయుదురు. అచ్చట హనుమద్వాహనమును వీడి మధ్యాహ్నకాలమగుటచే శ్రీవారు ఆలయమునకు వేంచేయుదురు. ఆ సమయమున శ్రీచక్రత్తాళ్వారు సర్వపరి వారములతో చతుర్వీథులలో ఉత్సవమునకు బయలుదేరి శ్రీవరాహస్వామివారి మండపమునకు వేంచేసి అచ్చట పంచామృతాభిషేకమును స్వీకరించి, భక్తులను తరింపచేయుటకు శ్రీ పుష్కరిణి యందు అవగాహన మొనసరించెదరు. ఈ చక్రస్నానమునకై కాచుకుని యున్న వేలాది భక్తజనులందరు అదే సమయమున ఆ పుష్కరిణి యందవగాహన స్నానమొనరించి ధన్యవాదములతో ఆనందాతిరేకముతో నుండ పుష్కరిణి యంతయు మనోహరమై చక్షుస్సాఫల్య మొనరించుచుండును. తరువాత శ్రీచక్రత్తాళ్వారు ఉచితాలంకారములను బొంది ఉత్సవములో ఆలయమును ప్రవేశించెదరు. శ్రీస్వామివారికి మాధ్యాహ్నికారాధనము పూర్తియగును. వెంటనే ఆశ్రిత కల్పవృక్షమగు శ్రీస్వామివారు వాహనమండపమునకు వేంచేసి రత్నబరణాద్యలంకృతులై కల్పవృక్ష వాహనము నధిష్టించి, సర్వపరివారములతో చతుర్వీథులలో ఉత్సవముగా వాహన మండపమునకు వేంచేయుదురు. పిమ్మట ఆ భూపాల వాహనమును వదిలివేసి శ్రీవారు ముక్తారత్న కవచాలంకార (ముత్తియంగి) భూషితుడై చంద్రప్రభా వాహనము నధిష్టించి సకల పరివారములతో చతుర్వీథులు ఉత్సవము జరిపి వాహనమండపమునకు చంద్రప్రభతో కూడా చంద్రప్రభ నధిష్టించి వేంచేయుదురు.

ప్రణయకలహోత్సవము



సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శుక్రవారం 16-3-2018

ఊడేరులో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని ఊడేరు గ్రామంలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. గురువారం సర్పంచ్ ఇంటి సూరిబాబు మాట్లాడుతూ తమ గ్రామానికి 200 ఎల్ఈడీ లైట్లు మంజూరయ్యాయని, 30వేల రూపాయల పంచాయతీ నిధులు వీటికి ఖర్చు చేశామన్నారు. ఉగాదికి కొత్త కాంతులు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.


లైట్లు బిగిస్తున్న దృశ్యం

విజయ్‌ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

ఎన్ఏడీ, న్యూస్ లీడర్ : మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ నగర అధ్యక్షుడు పశ్చిమ నియోజవర్గ సమన్వయకర్త మళ్ల విజయ్‌ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం అని వైఎస్సార్ సిపి సిటీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ అన్నారు. ఎన్ఏడీ లలిత డిలైట్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పి.గణబాబు మళ్ల విజయప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా పలికారు. ఇటీవల ఏసిబికి అడ్డంగా దొరికిన వీఆర్ఓ సంజీవ్, ఎమ్మెల్యే అండ లేకుండానే కోట్ల రూపాయల అవినీతికి పాల్పడతారా అని అయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నియోజవర్గంలో ఏ విభాగంలోనైనా పని అవ్వాలన్న కోట్ల రూపాయలు ఎమ్మెల్యే చేతులు మీదుగా అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ప్రజలే చెప్పుకుంటున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన హెచ్‌పీసీఎల్ జింక్ డ్రైనేజ్ నిర్మాణం కొరకు 34 కోట్ల వ్యయంతో నిర్మాణం పనులను బినామీలతో చేయించి లక్షలాది రూపాయలు ఎమ్మెల్యే గణబాబు కమిషన్లు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతికి మారుపేరైన ఎమ్మెల్యే మళ్లపై వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. ఎమ్మెలే గణబాబు రాజకీయ చరిత్ర ఏంటో అయన భవిష్యత్ చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసని రానున్న ఎలక్షన్‌లో పశ్చిమ నియోజకవర్గంలో వైస్సార్సీపీ



విజయకేతనం ఎగురవేస్తామన్నారు.

66 వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ మాట్లాడుతూ అవార్డులు ఎన్నో వేల ఎకరాల బంజరు భూములను ఎమ్మెల్యే గణబాబు అనుచరుల అండ దండలతో ఆక్రమించి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా జిఓ. 296 ప్రకారం అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని అన్నారు. యూసీడీ ఇళ్లపై కూడా టీడీపీ నాయకులు కన్ను వేసి అక్రమార్జనకు పాల్పడి లక్షల రూపాయలు దండుకుని ఆ గృహాలు అమ్ముకుంటున్నారన్నారు. అదే విధంగా గోపాలపట్నం, శ్రీరాం నగర్ తదితర పరిసర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలకు నిలువుటద్దంగా నిలిచే దళారులను నియమించి లక్షల రూపాయలు అమలు దండుకుంటున్నారని ఇది అందరికీ తెలిసిన విషయం అని ఆయన తెలిపారు. అదే విధంగా ఎన్ఏడి ఫ్లైఓవర్ నిర్మాణం గానీ రామ్మూర్తి పంతులుపేట అండర్ పాత్ వే నిర్మాణములు తదితర ప్రాజెక్టులు మంచి పరచుకునే శాసనసభ్యుడు మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ్‌ప్రసాద్ అధికారులున్నప్పుడు ఇవన్నీ ప్రపోసల్‌లో పెట్టారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే గణబాబు వీళ్ళు నిర్మాణాలు చేసినట్టు శిలాఫలకాలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గణబాబు కొలిచే దైవం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి పాదాల సాక్షిగా నియోజకవర్గంలో ఏ ఒక్క రూపాయి అవినీతి చేయలేదని ప్రాణం చేస్తే మా పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు ఎమ్మెల్యే గణబాబు పాదాలను కడుగుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జియాని శ్రీధర్, చుక్కా ప్రసాద్రెడ్డి, గొర్ల అప్పలస్వామినాయుడు, ఆదారి శ్రీను, ముర్రు వాజీ నానాజీ , కాగిత పైడి రత్నాకర్ పిలక రామారెడ్డి ,పివి సురేష్ ,జీఎస్ఎన్ రాజు ,నగర కార్యదర్శులు ఎల్లపు వెంకటేశ్వరరావు ,అళ్ల పైడిరాజు ,దొడ్డి సతీష్ ,దొడ్డి కన్నా అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పట్టణ సీఐ వై.మురళీరావు ఆదేశల మేరకు 144సెక్షన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నుంచి ప్రారంభమైన పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల విద్యాశాఖాధికారి


బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు

దివాకర్ మాట్లాడుతూ 3,600 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కావలసి ఉండగా శతశాతం విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు సౌకర్యం కల్పించడం జరిగిందని ఎంఈవో దివాకర్ తెలిపారు. డీఏవీ స్కూలు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రత్నరాజ్ మాట్లాడుతూ ఈ స్కూలులో 256 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా మొత్తం విద్యార్థులందరూ హాజరయ్యారని తెలిపారు.

తుమ్మపాలలో...

మండలంలోని తుమ్మపాల పంచాయతీ వద్ద గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ స్కూలు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొదటి కేంద్రంలో 197 మంది, రెండవ కేంద్రంలో 185మంది విద్యార్థులు పాల్గొని పరీక్షలకు హాజరయ్యారని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు.

నాతవరంలో..

నాతవరం మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నాతవరం, డి.యర్రవరం హైస్కూల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నాతవరం హైస్కూల్‌లో నాతవరం, మన్యపురట్ల, తాండవ, చమ్మచింత, ఉడంగ,


నాతవరంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నన్‌ఫ్లైన్ పాఠశాలకు చెందిన 269 మంది విద్యార్థులు, డి.యర్రవరం హైస్కూల్‌లో ఎంబి.పట్నం, యర్రవరం, మర్రిపాలెం, కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు 247 మంది పరీక్ష రాశారు. విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను చేసినట్లు మండల విద్యాశాఖాధికారి టి.అమృతకుమార్ తెలిపారు.

అచ్యుతపురంలో...


పరీక్ష రాయదానికి వెళ్తున్నా విద్యార్థులు

అచ్యుతపురం మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలకు మూడు కేంద్రా లు ఏర్పాటు చేశారు ఈ మూడు కేంద్రాల్లో 10వ తరగతి విద్యార్థులు 780 హాజరయ్యారు అచ్యుతా పురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్యుతపురం గాయత్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఈ మూడు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు విద్యార్థులందరికీ హెల్త్ సౌకర్యం విద్యార్థులు గదిలో మంచినీరు సదుపాయం సౌకర్యం ఈ మూడు కేంద్రాలు కల్పించారు అని కె.విజయ తెలిపారు.

పౌష్టికాహారంపై శిక్షణా తరగతులు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల పంచాయతీ ఐదవ నంబరు అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహారం – అహార నియమాలు అనే అంశంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్ ఫుడ్ అండ్ న్యూట్రీషియన్ బోర్డు ఆఫీసు ఇన్‌ఛార్జి దాసరి దుర్గమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతీ అంగన్వాడీ కేంద్రంలోని గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహారం, అహార నియమాలను వివరించారు. వారికి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు వీలుగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గురు, శుక్రవారాల్లో ఈ శిక్షణలో 15 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 15మంది కిశోర్ బాలికలకు


మాట్లాడుతున్న ఆఫీసు ఇన్‌ఛార్జి దుర్గమ్మ

రోడిపిండి లడ్డూ, ఆకు కూరలతో ఆమ్‌లైట్లు, మునగాకు కిచిడి వంటి పోషక విలువలున్న ఆహారాన్ని తయారు చేసే విధంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. ఉమెన్స్ అండ్ చైల్డ్ డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అమె కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూకాంభిక జాతర ఉత్సవాలు ప్రారంభం

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోటలో వెలసియున్న స్వయంభూ శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభ మయ్యాయి. దీనిలో భాగంగా గురువారం అమ్మవారి జలాభిషేక అలంకరణ చేశారు. అలాగే జాలారుల సారె ఊరేగింపు నిర్వహించారు. అలాగే రాత్రికి అమ్మవారి మేలుకొలుపు పాట నిర్వహించారు.

అలాగే 16వ తేదీ శుక్రవారం కొత్తఅమావాస్య జాతరలో భాగంగా శ్రీ చౌడేశ్వరి దేవాంగుల సంక్షేమ సంఘం వారిచే అమ్మవారికి సారె ఊరేగింపు, 17న కొత్తఅమావాస్య సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. 18న నూతన సంవత్సర ఉగాది ఉత్సవాలల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అలయ ధర్మకర్త వేగి శివగణేష్ తెలిపారు. భక్తులంతా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.


నూకాంబిక అమ్మవారు

కోనాం జలాశయం అభివృద్ధికి
రూ.36కోట్లతో ప్రతిపాదనలు
జల వనరుల శాఖ ఎస్ఈ శశి భూషణరావు

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని కోనాం జలాశయం సమస్యలు తొలగించి అభివృద్ధిపరిచేందుకు రూ.36కోట్లతో ప్రతిపాదనలు పంపామని జలవనరుల శాఖ ఎస్ఈ శశి భూషణరావు తెలిపారు. కోనాం జలాశయానికి అనుబంధంగా ఉన్న మర్లగుమ్మ, మంగళాపురం ఆనకట్టలను అయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని జలాశయాల పరిస్థితులు, వాటి నిర్వహణపై పరిశీలిస్తున్నామన్నారు. ఈ జలాశయంలో గేట్లకు రబ్బరు సీలు లేకపోవడంతో సుమారు 30 క్యూసెక్కుల నీరు వృథాగా పోతుందని, ఇదే కాకుండా మంగళాపురం, మర్లగుమ్మ ఆనకట్టలు లీకేజీలు అవుతున్నాయని, కాలువలకు గేట్లు లేక అధికంగా నీరు పోతున్నట్లు గుర్తించామన్నారు. వీటిని అరికట్టి జలాశయాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రతిపాదన చేస్తున్నామన్నారు. జలాశయంమీద ఉన్న పెద్ద కళ్యాణం ఆనకట్ట హుద్‌హుద్ తుఫాన్‌లో కొట్టుకుపోవడంతో ఇసుక, బురద జలాశయంలో పేరుకుపోతుందని, నీటి సంఘాల ప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చారని, దీనిపై ప్రభుత్వానికి నివేదించి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈయన వెంట రైవాడ, కోనాం డీఈలు బి.మురళీ, జి.ఉషారాణి, ఇరిగేషన్ ఏఈలు పాల్గొన్నారు.

అరకొర సదుపాయాలతో పదో తరగతి పరీక్షలు ప్రారంభం


పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

రావికమతం, న్యూస్‌లీడర్: అరకొర సదుపాయాల నడుమ పదో తరగతి పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ నెల 15 నుంచి 28వరకూ జరుగనున్నాయి. పరీక్ష కేంద్రాల్లో మాత్రం సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. మండలంలో మరుపాక మోడల్ స్కూల్, రావికమతం హైస్కూల్, బాలికల హైస్కూల్, కొత్తకోట హైస్కూల్, జూనియర్ కళాశాల, మెయిన్ స్కూల్ సెంటర్లలో పరీక్షలు ప్రారంభమయ్యాయి. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రం రావికమతంకు మూడు కిలో మీటర్ల దూరంలో కావడంతో అక్కడకు చేరుకునేందుకు విద్యార్థులు తీవ్ర వ్యయప్రయాసాలకు గురయ్యారు. రవాణా సౌకర్యం లేకపవడంతో విద్యార్థులు ఆటోలు, సైకిళ్ళు ఆధారంగా పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. అలాగే రావికమతం హైస్కూల్లో మరుగుదొడ్లు లేవు. స్కూల్ ప్రాంగణం దంపింగ్ యార్డును తలపించడంతో విద్యార్థులు ఒకింత ఇబ్బంది పడ్డారు. బాలికల హైస్కూల్ సౌకర్యాలు పర్వాలేదనిపించాయి. కొత్తకోట హైస్కూల్‌లో ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉంది. మెయిన్ స్కూల్, జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు బెంచీల సౌకర్యం సరిగ్గా ఏర్పాటు చేయలేదు. అయితే ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల అరకొర సౌకర్యాల నడుమే పరీక్షలు రాయడం కనిపించింది.

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు అన్నారు. గురువారం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనదార్ల రికార్డులను తనిఖీ చేసి జరిమానాలను విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపినా చర్యలు తప్పవన్నారు. కొత్త అమావాస్య జాతర సందర్భంగా అలయం వద్ద గల జేఏల్ స్కూలు ప్రక్క నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడుపుతున్నారని, వాటిని నిలుపుదల చేసేందుకు గడ్డర్‌లను ఏర్పాటు చేశామన్నారు. తోటాడ రోడ్డు


రికార్డులు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు


వద్ద సుమారు మూడు ఎకరాల స్థలంలో పార్కింగు స్థలాన్ని ఒక ప్రైవేట్ వ్యక్తి ఏర్పాటు చేసుకున్నారని, ఆ స్థలంలో అటుగా వచ్చే వాహనాలు నిలుపుకోవాలని ఎస్ఐ లక్ష్మణరావు కోరారు.

కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వైఎన్ భద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018 –19 అర్థిక సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 47కోట్ల మంది అసంఘటిత కార్మికుల కోసం ఒక పైసా కూడా కేటాయించకపోవడం కార్మిక వర్గంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అద్దం పడుతుందన్నారు. విదేశీ పెట్టుబడులను విచ్చల విడిగా అనుమతించడానికి వ్యతిరేకంగా కనీస వేతనాలను రూ.18వేలు నిర్ణయించి దేశ వ్యాప్తంగా అమలుచేయాలని, కార్మికులందరికి పీఎఫ్, ఈఎస్ఐ హక్కుగా కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ, దొడ్డి సూర్యారావు, నిమ్మకాయల నర్సింహమూర్తి, కోరిబిల్లి జగదీష్ పాల్గొన్నారు.

కోనాంలో మాస్ కాపీయింగ్ జోరు

చీడికాడ, న్యూస్‌లీడర్: కోనాం రెసిడెన్సియల్ పాఠశాలలో గురువారం ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జోరుగా సాగింది. గ్రామానికి శివారున ఉన్న ఈ పాఠశాలకు చుట్టూ ప్రహరీగోడ ఉండడం ఒకటయితే పాఠశాల సిబ్బంది ఎవరినీ లోపలికి రానివ్వకుండా చూస్తూ


మాస్ కాఫీయింగ్ జరుగుతున్న స్కూలు

విద్యార్థులచే మాల్ ప్రాక్టిస్‌కు ప్రాధాన్యతనిచ్చారు. నిబంధనలకు ప్రకారం పరీక్షా కేంద్రంలో ఇతర సిబ్బంది ఉండకూడదు. సెల్‌ఫోన్లు పరీక్ష కేంద్రంలో అనుమతించరాదు. అయినప్పటికీ పాఠశాలకు చెందిన ఇతర సిబ్బంది పరీక్ష కేంద్రంలో సంచరిస్తుండటమే కాకుండా సెల్‌ఫోన్లు విరివిగా వాడుతున్నారు. వీటిని చిత్రీకరించేందుకు విలేకరులు ప్రయత్నించగా వైస్ ప్రిన్సిపాల్ విలేకరులను పాఠశాల అవరణలోకి రానివ్వకుండా అడ్డుపడటమే కాకుండా డీఈవో అనుమతిని తీసుకోవాలని సూచిస్తూ విద్యార్థులను ఇబ్బందిపెట్టకుండా చూసీచూడనట్లు వదలివేయాలని విలేకరులను హెచ్చరించారు.

18న ఉగాది పురస్కరించుకొని పంచాంగ శ్రవణం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం నిదానందొడ్డి శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో ఈ నెల 18న అదివారం ఉగాది పర్వదినం సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు సిద్ధాంతి అర్చక ఎగ్జామినర్ వారిచే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడం జరిగిందని దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామ సత్యనారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు దేవాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీరామ మందిరంలో ఉగాది పర్వదినం నుంచి 25వ తేదీ వరకు ఉదయం ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకు సుందరాకాండ పారాయాణం జరుగునని వీరు తెలిపారు. పై కార్యక్రమాలకు పుర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సన్యాసినాయుడు రామ సత్యనారాయణ కోరారు.

వీవీ రమణ రైతు భారతిలో...

గవరపాలెం నిదానందొడ్డి వీవీ రమణ రైతు భారతి వద్ద ఉగాది పర్వదినం పురస్కరించుకొని పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని వ్యవసాయదార్ల సంఘం అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు హాలులో...

శ్రీవివేకానంద ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కేవీ సత్యవతి, డాక్టర్ కె.విష్ణుమూర్తిల ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం, కవులకు సత్కారాలు, పురాణ ప్రవచనంలు ఈ నెల 16 శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంధ్రపద్య కవితా సదస్సు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన గురు సహస్రవధాని డాక్టర్ కడిమిళ్ల వరప్రసాద్‌చే వింటే భారతమే వినాలి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విష్ణుమూర్తి, సత్యవర్తి తెలిపారు.

రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలం లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఉదయం రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా తహశీల్దార్ లోకవరపు రామారావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఆ గ్రామానికి చెందిన రైతులతో కలిసి 108 ఎకరాల భూమిలో సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుల దగ్గర నుంచి పాసు పుస్తకాల నిమిత్తం దరఖాస్తులు స్వీకరించి వాటిని వెంటనే ఆన్‌లైన్‌చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తహశీల్దార్ తెలిపారు. దీంతోపాటు రైతు రెవెన్యూ రికార్డులలో తప్పులుంటే వెంటనే సరిదిద్ది ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులందరికి భూములు సర్వే నిర్వహించిన వెంటనే పాసు పుస్తకాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రామచంద్రమూర్తి, ఆర్ఐలు వెంకట అప్పారావు నానిబాబు, వీఆర్వో జగన్నాథరావు పాల్గొన్నారు.


సర్వే చేస్తున్న తహశీల్దార్ రామారావు

వాడ్రాపల్లి పారిపిల్లమ్మవారి హుండీ చోరీ


తెరచిఉన్న తలుపులు

మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలోగల శ్రీ పారిపిల్లమ్మవారి ఆలయంలోని హుండీని పగులగొట్టి హుండీలోగల సొమ్మును దొంగలు అపహరించుకొని పోయినట్లు అమ్మవారి ఉత్సవ ప్రతినిధి పెతకంశెట్టి భాస్కరరావు తెలిపారు. బుధవారం రాత్రి దొంగలు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి ప్రధాన ఆలయ ముఖద్వారాలు తెరచి ఇక్కడగల హుండీని పగులగొట్టినట్లు ఆలయ ప్రతినిధులు గుర్తించారు. ఈ మేరకు మునగపాక పోలీసులకు ఈ సంఘటనపై ఫిర్యాదుచేసినట్లు భాస్కరరావు తెలిపారు. అలాగే గతంలోకూడా అమ్మవారి హుండీని పగులగొట్టి సొమ్ము అపహరించిన సంఘటనలుకూడా ఉన్నాయి.

శ్రీశ్రీశ్రీ నూకాంబికా అమ్మవారి పండుగ మహోత్సవాలు

మల్కాపురం, న్యూస్‌లీడర్: 45 వార్డు ఎ.కె.సి.కాలనీలో శ్రీశ్రీశ్రీ నూకాంబికా అమ్మవారి పండుగ మహోత్సవాలు నిర్వహించారు. మూడు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమం గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలు శనివారంతో ముగుస్తాయని, ఈ సందర్భంగా అమ్మవారికి కుకుమ పూజలు నిర్వహించామని శ్రీశ్రీశ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రపు నాగేశ్వర రావు వెల్లడించారు .


గ్రామీణ వైద్యులకు గుర్తింపు కల్పించాలి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అంధ్రప్రదేశ్ బేసిక్ హెల్త్‌కేర్ మెడికల్ ప్రాక్టిషనర్ జనరల్ సెక్రటరీ గణపతిరావు డిమాండ్ చేశారు. గురువారం నర్సీపట్నంలోని షాదీఖానా కళ్యాణ మండపంలో జరిగిన హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టిషనర్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక వైద్యం కల్పిస్తున్న మా వృత్తిలో ఉన్న వారికి ప్రభుత్వం గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మాకు అవకాశం కల్పించాలన్నారు. ప్రాథమిక వైద్యులకు శిక్షణ ఇచ్చి జిఒ. నెంబరు 465 ప్రకారం సుమారు 68వేల వైద్యులు ఉన్నప్పటికీ ప్రభుత్వం గుర్తించి నకిలి ప్రాథమిక వైద్యులు చేయకూడదని నిర్ణయించుకున్నారన్నారు. ఈ సమావేశంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టి షినర్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ ఎల్.అచ్చిరెడ్డి, ఉమాశంకర్, వై.జగన్నా ధరావు, బాబురావు, జిల్లా అధ్యక్షులు టప్పన లక్ష్మణరావు, కార్యదర్శి పావనమూర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గణపతిరావు

ప్రమాదంలో టెన్త్ విద్యార్థి దుర్మరణం
బైక్‌ను ఢీ కొట్టి పరారైన కారు

కశింకోట, న్యూస్‌లీడర్:
కారు ఢీ కొన్న సంఘటనలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో దుర్మణం పాలయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జి.సింగారం గ్రామానికి చెందిన కిల్లాడి శ్రీనివాసరావు(15) తన తండ్రి కాంతారావుతో కలిసి పరీక్షలకు హాజరయ్యే ముందు చింతలపాలెంలోగల సాయిబాబాను దర్శించుకొనేందుకు బైక్‌పై గురువారం ఉదయం వెళుతున్నాడు. అయితే జాతీయ రహదారిపై తాళ్లపాలెం సమీపంలోగల హైస్కూల్ ఎదురుగా వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న కారు వీరు ప్రయాణిస్తున్న బైక్‌కు ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణం చేస్తునన తండ్రీ కొడుకులు ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. అయితే ప్రమాదంలో శ్రీనివాసరావుకు తలపై బలమైన గాయం తగలడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు తండ్రి కాంతారావుకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే బైక్‌ను ఢీ కొట్టిన కారు మాత్రం ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో ప్రమాదానికి కారణమై కారుకు సంబంధించి వివరాలు సేకరించేందకు కశింకోట పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కశింకోట ఎస్ఐ మధుసూదనరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంతారావుకు శ్రీనివాసరావు, ఒక కూతురు ఉంది. శ్రీనివాసరావు తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఈ ఏడాది పదవ తరగతిలోకి ప్రవేశించారు. దీంతో గురువారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగి చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అలాగే గ్రామంలో విషాధఛాలు అలుముకున్నాయి. ఈ మేరకు తాళ్లపాలెం గ్రామ వైస్ సర్పంచ్ అద్దంకి సతీష్, పందల సూరిబాబు, ఒమ్మి రమణ, సబ్బి శ్రీను, వియ్యపు సింహాచలం, మువ్వల అప్పలనాయుడు తదితరులు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.


కిల్లాడి శ్రీనివాసరావు(ఫైల్‌ఫోటో)


శ్రీనివాసరావు మృతదేహం

సిటులో చేరిన ఆర్ఎంహెచ్‌పీ ఉద్యోగులు


సిటులో చేరిన ఉక్కు ఆర్ఎంహెచ్‌పి ఉద్యోగులు

గాజువాక, న్యూస్‌లీడర్: ఉక్కు ఆర్ఎంహెచ్‌పి నూతన ఉద్యోగులు సిటులో చేరారు. గురువారం ఉక్కు సిటు కార్యాలయంలో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆర్ఎంహెచ్‌పి ఉద్యోగులు చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు వివిధ విభాగాల్లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు పరిష్కారం సిటుతోనే సాధ్యమన్నారు. సిటు పోరాటాలకు ఆకర్షితులమై ఆ సంఘంలో చేరుతున్నట్టు వారు ప్రకటించారు. సిటులో చేరిన వారిలో మన్నెం శ్రీనివాస్, ఎ గణేష్, జె నూకరాజు, బి మురళీ, కె నదిపిరాజు, అప్పారావు, రాజశేఖర్, ఈశ్వరరావులున్నారు. సిటు ప్రతినిధి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యంత్రాల క్యాబిన్‌లకు ఏసిల ఏర్పాటు, చేంజిరూంలు ఏర్పాటుతో పాటు విభాగంలో ఉన్న పలు కీలక సమస్యలు పరిష్కారంతో పాటు వ్యక్తిగత సమస్యలు పరిష్కరించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో బొండా శ్రీనివాస్, ప్రభాకర్, సంజీవ్‌రావు, ఎల్లాజీరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

16,17 తేదీల్లో సుప్రీం కోర్టు జడ్జిల జిల్లా పర్యటన

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఈ నెల 16, 17 తేదీల్లో సుప్రీం కోర్టు జడ్జిలు జస్టిస్ ఎస్.ఏ.బాబ్డే, జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా జడ్జి పి.వి.జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు. 16 వ తేదీ సాయంత్రం 5.15 గంటలకు వీరు విశాఖపట్నం చేరుకుని రాత్రి బసచేస్తారు. 17 వ తేదీ ఉదయం 10.00 గంటలకు న్యాయ కళాశాలలో జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌తొలి ఎండోమెంట్ ఉపన్యాయంలో వీరు పాల్గొంటారు. సాయంత్రం 4.00 గంటలకు డి.ఎస్.ఎన్.ఎల్.యు .వేలిడిక్టరీ సెరిమోనీలో ముఖ్య అతిథులుగా హాజరవుతారు.

వేసవికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ వేసవిని దృష్టిలో పెట్టుకొని అన్ని విధాలా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్ కుమార్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత , వడగాల్పులకు సంబంధించి ముందస్తు ప్రణాళికను తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. తాగునీటికి ఎద్దడి రాకుండా గ్రామీణ నీటి సరఫరా అధికారులు ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్యకేంద్రాలలో మంచినీటితో పాటు ఓ.ఆర్.యస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అవసరమైన మందులను ఉంచడంతో పాటు మెడికల్ క్యాంపులను నిర్వహించాలన్నారు. అన్ని ముఖ్య కేంద్రాలలో చలివేంద్రాలను పెట్టాలన్నారు. పశువులకు నీటికి ఇబ్బందిలేకుండా చూడాల్సిందిగా పశు సంవర్ధక శాఖాధికారులకు సూచించారు. బోర్లు ఎండిపోకుండా ముందుగానే రీచార్జి ట్రెక్చర్ల ద్వారా నిర్మాణాలను చేపట్టాలన్నారు. వాతావరణంలో మార్పుల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున కావలసిన మందులను అన్ని పి.హెచ్ సిలలో అందుబాటులో వుంచాలన్నారు. డ్వామా పిడి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్ సి పి ఆర్ వేణు గోపాల్, జెడ్ పి సిఇ ఒ జయప్రకాష్ నారాయణ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్, జేసీ

సీఐఎస్ఎఫ్ మహిళా క్లబ్‌కు ఫర్నేచర్ వితరణ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పద్మావల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ శ్రీ శారదా మహిళా సమాజంలో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించి పలు వస్తువులను శ్రీ శారదా మహిళా సమాజం గౌరవ అధ్యక్షురాలు ఎం. పద్మావల్లి ప్రారంభించారు. హార్బర్ పార్క్, శాలిగ్రామ్ పురం, సీఐఎస్ ఎఫ్ మహిళా క్లబ్ లకు 85 కుర్చీలు, 11 టీపాయ్‌లు కంప్యూటర్లను అందజేశారు. శాలిగ్రామ పురంలో గల శారదా మహిళా సమాజం కు రూ.8 లక్షల విలువ చేసే50 ఫైబర్ కుర్చీలు, 5 టీపాయ్‌లు, 13 కంప్యూటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శారద మహిళా సమాజం వైస్ ప్రెసిడెంట్ గిరిజా సుందరి, సెక్రెటరి మహిళాసమాజం మెంబర్లు పాల్గొన్నారు.

స్టీఫెన్ హాకింగ్ మృతికి ఎన్‌పీఆర్‌డీ సంతాపం

విశాఖపట్నం , న్యూస్‌లీడర్ : ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మృతికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర కమిటీ సంతాపం తెలిపింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పల నాయుడు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోతార్ న్యూరాన్ వ్యాధి శరీరాన్ని కబలిస్తున్నా, పనికి శరీరం సహకరించకపోయినా ఆయన కృష్ణబిలాలపై చేసిన పరిశోధనలు విజ్ఞాన శాస్త్రంలో సరికొత్త చరిత్రను సృష్టించాయన్నారు. వైకల్యాన్ని జయించిన ఆయన తనకు ఎదురైన ప్రతి అవరోధాన్నీ అకుంఠిత దీక్షతో ఎదుర్కొని గొప్ప శాస్త్రవేత్తగా నిలిచారని కొనియాడారు. స్వర్గం, నరకం కట్టుకథలంటూ మూఢ నమ్మకాలను పటాపంచలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ స్ఫూర్తితో వికలాంగులు ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు.

కేవీ మహదేవన్ చిరస్మరణీయులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు కె.వి.మహదేవన్ జయంతి సందర్భంగా ఘంట సాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో మహదేవ న్‌కు స్వరనీరాజనం పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ సాహిత్యానికి తగ్గట్టు సంగీతాన్ని సమకూర్చి లక్షలాది మంది అభిమానుల గుండెల్లో చిరస్మరణీయుంగా నిలిచిన వ్యక్తి కె.వి.మహాదేవన్ అని కొనియాడారు. స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగు, తమిళ బాషా చిత్రాలకు అద్భుతమైన స్వరాలు సమకూర్చిన మహదేవన్ ప్రతిభ 'పాడుతా తీయగా చల్లగా ..పాట' నిరూపిస్తుందన్నారు. జాలాది కళా పరిషత్ వ్యవస్థాపకురాలు డా.జాలాది విజయ మాట్లాడుతూ మూడున్నర దశాబ్ధాలపాటు సినీ పరిశ్రమకు సేవలందించిన దేవీ మహదేవన్ సంగీత ప్రపంచంలో ధ్రువతారగా వెలుగొం దుతారన్నారు ఎస్.ఎన్.కె.మహంతి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమా పెంటకోట వెంకట్రావు, అధినేత ఎ.ఎల్.నాయుడు, ఆజాం అలీ, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్, నిర్వాహకులు కొణతాల రాజు, చెన్నా తిరుమలరావు, బొమ్మిడి సత్యనారాయణ, ఇందిర సాహినిలు పాల్గొన్నారు. తొలుత ఇటీవల మృతి చెందిన సినీ నటుడు వంకాయల సత్యనారాయణ, కె.వి.మహదేవన్ చిత్ర పటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శిక్షణ కేంద్రాలకు ఎంపికైన అభ్యర్థులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఇండియన్ ఆర్మీలో ఖాళీలను భర్తీ చేసేందుకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ఆఫీసులో గత ఏడాది అక్టోబర్ 6 నుంచి 15తేదీ వరకు విజయనగరం రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన ఆర్మీ రిక్రూట్ మెంట్‌లో శారీరక దారుఢ్య పరీక్షలు, ధ్రువ పత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు, కామన్ ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించి 580 మందిని ఎంపిక చేయడం జరిగిందని వీరిని దేశంలో ఉన్న వివధ ప్రాంతాలలోని ఇండియన్ ఆర్మీ శిక్షణా కేంద్రాలకు పంపించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమ నిర్వహణకు అసిస్టెంట్ రిక్రూట్ అధి,కారి సుబేధార్ మేజర్ అశోక్, విశాఖ పట్నం యువజన సర్వీసుల శాఖఅధికార్లు అభ్యర్థులను శిక్షణా కేంద్రాలకు పంపించడానికి సహాకారమం దించారని కల్నల్ శశాంక్ తెలిపారు

ఏవీఎన్‌లో ప్రాంగణ నియామకాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక ఏవీఎన్ కళాశాలలో వాలెంట్ టీపీఓ సొల్యూషన్స్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 11మంది విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి కెప్టెన్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశ్యాల ప్రిన్సిపాల్ విజయప్రకాష్, వాలెంటా సీఈఓ చేతన, హెచ్ఆర్ మేనేజర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై బీచ్ వ్యాపారులకు అవగాహన సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ బీచ్ రోడ్డులో వీధి వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న 500మంది వ్యాపారులతో శాంతిభద్రతలు ,ట్రాఫిక్ నిబందనలపై .3.పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇమాన్యాల్ అవగహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ఆయన మాట్లాడతూ విశాఖ కోస్టల్ బ్యాటరీ నుండి వుడా పార్క్ వరకు 6కిలో మీటర్లు సుందరమైన సముద్ర తీరప్రాంతం ఉన్నది. ఇవి ప్రపంచ స్థాయిలో ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు చెంది ఉన్నాయి. స్మార్ట్ సిటీగా విశాఖకు గుర్తింపు వచ్చింది. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాపారస్తులు మీద ఉందిని. వాటిని అందరు బాధ్యతగా ఉండాలని ముఖ్యంగా స్థానికులుగా దాదాగిరి చేసి దందాలు నిర్వహించే వారి నుంచి మీకు పూర్తి రక్షణ కలిపించడం జరుగుతుందని అలాంటి వారు మీ చుట్టుప్రక్కల ఉంటే పోలీస్ శాఖ సమాచారం ఇవ్వాలన్నారు . బీచ్ వ్యాపారస్తులు మరి ముఖ్యంగా బీహార్,జార్ఖడ్ నుంచి అక్కడ నేరస్తులు ఇక్కడకు వచ్చి ఎవ్వరికి అనుమనాలురాకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడం జరుగుతుంది. ఇక్కడ ఎక్కువ జనంచారం ఉండే బీచ్ ప్రదేశాలలో అలాంటి కొత్త వారుని మేము గుర్తించడం కొద్దిగా కష్టంతో కూడికున్న పని అదే మీరు అయతే ప్రతిరోజూ ఇక్కడే ఉంది వ్యాపారాలు చేసుకుంట్టారు కాబట్టి మీకు వారు వివరాలు తెలిస్తే మా పోలీస్ శాఖ వారికి సమాదారం ఇవ్వమని చెప్పడం జరిగింది దీనివలన బీచ్ వ్యాపారస్తులకి పూర్తి రక్షణ కలిపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనత పార్టీ నగర అధ్యక్షులు నాగేంద్ర 3.పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు తేజేశ్వరరావు, తెద్దు శంకరరావు, కట్టా రాజు, డి.త్రినాద్ రావు, బీచ్ వీది ,వర్తకుల సంక్షేమ సంఘం నుండి సీహెచ్ రమణ,అలాబార్ట్ అధిక సంఖ్యలో బీచ్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇమాన్యాల్

అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించాలి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: మండలంలో గల 38 పంచాయతీలలోను గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని స్థానిక ఎంపీడీఓ ఎం. రేణుక అన్నారు. మండలపరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు ఉపాధి పనులు ప్రారంభించని పంచాయతీలు వెంటనే ఉపాది పనులు ప్రారంభించాలన్నారు. ప్రతి కుంటుంబానికి ఉపాధిహామి పథకంద్వారా 100రోజులు పనికల్పించాలని, ఉపాధిహామీ పనులు జరుగుచోట అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ విషయంలో ఎవ్వరైన నిర్లక్ష్యం వహింస్తే సహించేది లేదని అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణం గడువు సమయం దగ్గరపడుతుందని ప్రభుత్వం కేటాయించిన సమయంలో కేటాయించిన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం దారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ జి. హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.



ఉపాధిహామీ సిబ్బందిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రేణుక

చంద్రన్న విలేజ్‌మాల్‌ను సద్వినియోగం చేసుకోండి

సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్

విజయనగరం న్యూస్‌లీడర్: ప్రజల సౌలభ్యం మేరకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన చంద్రన్న విలేజ్ మాల్‌లను సద్వినియోగపర్చుకోవాలని సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్ వినియోగదారులకు పిలుపునిచ్చారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన చంద్రన్న విలేజ్ మాల్‌ను విజయనగరం పట్టణం 31వ వార్డు పరిధిలో మంగళవారం ప్రారంభించిన జెసి మాట్లాడుతూ ఈ చంద్రన్న విలేజ్ మాల్‌లో అన్ని రకాల వస్తువులు నాణ్యత కలిగి ఉండటమే కాకుండా మార్కెట్ ధర కంటే సుమారు 20 శాతం వరకు తక్కువ ధరలో లభ్యమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. ఇటు వినియోగదారులకు నాణ్యమైన సరుకులను తక్కువ ధరకు అందించడంతో పాటు అటు చౌకధరల దుకాణాల డీలర్లకు ఆర్థిక బరోసా కల్పించేందుకు అనువుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షదాయమన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఆర్‌డిఓ జె.వి.మురళి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.సుబ్బరాజు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామచంద్రయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న మాల్ ప్రారంభిస్తున్న శ్రీకేష్ లఠ్కర్

వస్తు వినిమయ వ్యవస్థలో వినియోగదారుడే రారాజు

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ

విజయనగరం, న్యూస్‌లీడర్ : వస్తు వినిమయవ్యవస్థలో వినియోగదారుడే రారాజు అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఉదయం ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కొత్తఅగ్రహారంలో గల ఎం ఆర్ హెచ్ రైతుబజారులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు అప్రమత్తంగా లేకుంటే మోసాలకు గురవుతారని, నేడు ఆన్‌లైన్ మార్కెటింగ్ వచ్చాక మోసాలు మరింతగా పెరిగిపోయాయని అన్నారు. తూనికలు కొలతలు శాఖకు సంబంధించి 1967 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పెట్రోల్, డీజిల్ వేయించుకునేటప్పుడు కూడా జాగరూకతతో వ్యవహరించాలని, 100 రూపాయలు దాటిన ప్రతీ కొనుగోలులోను తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, వినియోగదారుల చట్టం రక్షణ కవచం వంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు, వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన పుస్తకాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, ఎం.ఆర్.హెచ్. రైతుబజార్ ఎస్టేట్ అధికారి కె.సంతోష్, ఆర్.అండ్.బి. రైతుబజార్ ఎస్టేట్ అధికారి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

టెక్కలి,న్యూస్‌లీడర్ : : ఐసిడిఎస్‌కు బడ్జెట్, అంగన్వాడీలకు వేతనంపెంపు, లబ్ధిదారులకు బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం ఈనెల 14, 15,16 తేదీల్లో గుంటూరులోని ఐసిడిఎస్ కమిషనర్ కార్యాలయం వద్ద సమూహిక దీక్షలు నిర్వహిస్తున్నామని, 19న ఛలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీ లక్ష్యానికి విరుద్ధంగా 3211 మెమోను తీసుకొచ్చి సెంటర్లును కుదిస్తున్నారని, అంగన్వాడీ సెంటర్లను పంచాయతీలకు అనుసంధానం చేయడం రాజకీ వేధింపులు పెరుగుతాయన్నారు. మూడు సెంటర్లు కలిపి ప్రీ స్కూల్ పిల్లలకు సెంటర్‌ను దూరం చేశారన్నారు. రిటైర్ అయినవారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడం లేదని, చనిపోయిన కార్యకర్తలకు ఇన్సూరెన్స్ అమలు కావడం లేదని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొంటున్నారని తెలిపారు.



సీడీపీఓకు వినతి పత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలి

స్వచ్ఛ భారత్ అభియాన్,స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన సదస్సులో ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా విలసిల్లాలంటే స్వచ్ఛ భారతవనిని నిర్మించదానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. ఏయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన స్వచ్ఛ భారత్ అభియాన్, స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోది మహాత్మాగాంధీ స్ఫూర్తి తో ప్రారంభించిన ఈ కార్యక్రమం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తుందని హర్షం వ్యక్తం చేసారు. కేంద్ర సమాచార సహాయ సంచాలకులు శ్రీనివాస్ మహేష్ మాట్లాడుతూ సుమారు 16,248కోట్ల రూపాయలు పనిశుభ్రత, పారిశుధ్యం కోసం కేటాయిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 850 పట్టణాలు, 129జిల్లాలు, 187గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, స్వచ్ఛభారత్ రాయబారి మాజీ వైస్‌చాన్సలర్ డివి.బాలమోహన్‌దాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రమేష్, జీవీఎంసీ పీఆర్ఓ నాగేశ్వరరావు, స్వచ్ఛమిషన్ రాయబారి పి.వివిఎల్. కె.మూర్తి, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ప్రమిలాదేవి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న బాలమోహన్‌దాస్

కొయిలాడ కమల్‌కు విశిష్ట సేవా పురస్కారం



ఎస్.రాయవరం, న్యూస్‌లీడర్ : సేవాకార్యక్రమాల్లో పాల్గొనడంలో వున్న ఆనందం మరెందులో వుండదని కొయిలా కమల్ అన్నారు. లైన్ క్లబ్ మరియు హెల్పింగ్ హార్ట్స్ గ్లోబల్ ఆర్గనైజేషన్ (తెలంగాణ) వారి ఆధ్వర్యంలో విశాఖలో గురజాడ జన్మస్థలం ఎస్.రాయవరం గ్రామ నివాసి కొయిలాడ కమల్‌కు విశిష్ట సేవారత్న, మదర్‌థెరిసా లెజెండరి అవార్డులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, టీసీ కమిషన్ మెంబర్ కృష్ణ మోహన్ చేతుల మీదుగా అందుకున్నారు. నాకు ఈ అవార్డులు రావడంతో ఎంతో సంతోషంగా వుందని ఆయన తెలిపారు

కాగిత వ్యర్థాలపై అవగాహన



గాజువాక, న్యూస్‌లీడర్ :దువ్వాడలో గల విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వాడిపడేసిన కాగిత వ్యర్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకు రావడానికి ఉపయోగపడే ఆర్3 ప్రాజెక్టు గురించి కళాశాలలో ప్రచారం చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వార వాడిపడేసిన పేపర్లు, పుస్తకాలను సేకరించి వాటిని రీ సైకిల్ చేసి నోట్‌బుక్స్‌గా మార్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందజేసారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నర్సింగరావు, డాక్టర్ మధుసూదనారావు, ఎన్ఎస్ఎస్ పీఓ క్రాంతికుమార్, వాలింటీర్ల తదితరులు పాల్గొన్నారు.

ఉగాది ముగ్గుల పోటీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులు ఉగాది ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు సంస్థ గౌరవ సలహాదారులు అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముగ్గుల పోటీకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. 18వ తేదీ సాయంత్రం మూడు గంటల నుంచి 5గంటల వరకు అలామూడు రోజుల జరిగే ఈ ముగ్గుల పోటీలు జరగుతాయని పోటీల్లో గెలుపొందిన వారికి ఆకర్షనీయమైన బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సూరాడ అప్పారావు, నాగేశ్వరరావు, జగన్, అంథోని లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతకు ప్రతిరూపాలు అన్నమయ్య కీర్తనలు



అన్నమయ్య గేయాలను ఆలపిస్తున్న మహిళలు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : ఆధ్యాత్మికతకు ప్రతి రూపాలుగా వెలుగొందిన అన్నమాచార్య కీర్తనలు ఆ బాలగోపాలన్ని అలరిస్తున్నాయని ప్రముఖ అధ్యాత్మికవేత, వేద పండితులు సుసరాపు చంద్రశేఖరశర్మ అన్నారు. అన్నమాచార్య 515వ ఆరాధనా దినోత్సవాలు సందర్భంగా స్థానిక బోయిన గోవింద రాజులు వైశ్యా కళ్యాణ మండపంలో అన్నమయ్య హరిచరణ సమాఖ్య వ్యవస్థాపకుడు వైశ్యరాజు వెంకట రఘురామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా పౌండేషన్ టెక్కలి డివిజనల్ కన్వీనర్ ననపల కరుణ్‌కుమార్, స్థానిక సర్పంచ్ దేవాది సింహాద్రి, ఉపసర్పంచ్ ఎస్. సునీతరాంకుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, బోయిన గోవిందరాజులు, లాడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దినకరన్ పార్టీ 'అమ్మ మక్కల్ మునేత్ర కజగం'



మదురై:

తమిళనాట మరో కొత్త పార్టీ అవిర్భవించి ంది. అన్నాడీఎంకే మాజీ నేత, అర్కేనగర్ ఎమ్మెల్యే టీటీవీ దినకరన్ 'అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం' పేరుతో కొత్త పార్టీ ప్రారంభించారు. గురువారం మదురైలో జరిగిన సభలో పార్టీ పేరుతో పాటు జెండాను కూడా ఆవి ష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగు ల్లో ఉన్న జెండాపై తమి ళనాడు దివంగత ముఖ్య మంత్రి జయలలిత ఫొటో ను ముద్రించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దినకరన్ మాట్లాడుతూ.. వచ్చే అన్ని ఎన్నికల్లో తమ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'రెండాకుల గుర్తు' కోసం తాము పోరాడు తామని, అప్పటిదాకా ఎన్నికల సంఘం కేటాయించిన కుక్కర్ గుర్తుతోనే కొనసాగుతామని తెలిపారు.

అన్నాడీఎంకే అధినేత్రి జయలలిత మరణంతో తమిళ రాజకీయాల్లో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అమ్మ మృతితో పార్టీలో విభేదాలు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత జయలలిత నెచ్చెలి శశికళ జైలుకు వెళ్లడంతో పరిస్థితులు తారుమారయ్యాయి. ఈ క్రమంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. పార్టీ కోసం పన్నీర్ సెల్వం వర్గం, పళనిస్వామి వర్గం మధ్య కొంతకాలం పాటు పోరు సాగింది. కొన్నాళ్లకు ఈ రెండు వర్గాలు కలిసిపోయి శశికళ, ఆమె మేనల్లుడు దినకరన్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు.

ఈ క్రమంలో ఆర్కే నగర్ ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో దినకరన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. తాజాగా సొంత పార్టీని ప్రారంభించారు. దినకరన్ పార్టీతో తమిళ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఇప్పటికే ప్రముఖ నటులు కమల్‌హాసన్, రజనీకాంత్ కూడా తాము రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటిం చారు. ఇటీవల కమల్‌హాసన్ కూడా ఇదే మదురైలో 'మక్కల్ నీది మయమ్' పేరుతో పార్టీని ప్రారంభించారు.

ఆర్డీవో వెంకటేశ్వర్లకు ఉద్వాసన

- వేములవలస భూముల వ్యవహారంలో అక్రమాలు
- డివిజన్ మెజిస్ట్రేట్ హోదాలో అడ్డగోలు ఆర్డర్లు
- ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా వ్యవహరించారంటూ ఆరోపణలు
- కలెక్టర్ సిఫార్సుతో సస్పెండ్‌చేసిన ప్రభుత్వం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్

ఆనందపురం మండలంలోని వేములవలసలో సర్వే సంఖ్య 39/5లో ఉన్న 11.14 ఎకరాల భూముల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న విశాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. వెంకటేశ్వర్లును ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రెవెన్యూ డివిజన్ మెజిస్ట్రేట్ హోదాలో వున్న అయన అడ్డగోలుగా, ప్రభుత్వానికి నష్టం కలిగేలా వ్యవహరించడంతో పాటు వీటిపై అనేక అనుమానాలు రేకెత్తుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ సృజన అర్డీవో వ్యవహారంపై దృష్టిసారించడం, తదనుగుణంగా జేసీ పరిశీలనలో ఆర్డీవో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తుండడంతో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో అయనపై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ ప్రభుత్వాన్ని కోరడంతో రాష్ట్ర రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్ సింగ్ అర్డీవోను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డీవో విషయంలో జేసీ లోతుగానే పరిశీలన జరిపారు. రెవెన్యూ చట్టాన్ని, నియమ, నిబంధనలను తుంగలోకి తొక్కి దాదాపు తొమ్మిది అర్డర్లు ప్రయివేటు వ్యక్తులకు అనుకూలంగా చేయడంతో పాటు, ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్టు గుర్తించారు. ఈమేరకు అర్డీవో జారీ చేసిన పలు అర్డర్లను పునఃపరిశీలించేందుకు వీలు కల్పించాల్సిందిగా జేసీ సృజన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. వాటిని పునఃపరిశీలిస్తే ఆయన అక్రమాలు మరిన్ని వెలుగుచూసే అవకాశం వుంది. మూడేళ్ల క్రితం విశాఖ అర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావుపై మొదటి నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్డీవోగా అయనకున్న విశేష అధికారాలను ఇతరులు కోసం దుర్వినియోగం చేసినట్టు తెలుస్తోంది. భూ సంస్కరణలు, అర్‌వోఆర్ చట్టాల కింద జారీ చేసిన ఆర్డర్లు ప్రభుత్వ ఉన్నతాధికారులనే విస్మయానికి గురిచేస్తోంది. ఈమేరక ఆయన్ని సస్పెండ్ తదుపరి విచారణ చేపడుతున్నారు.

నటుడిపై దుండగుల దాడి..



బసవేశ్వరనగర్:

నాగావళి వర్సెస్ అప్తమిత్రరు చిత్రంతో వెండితెర ఎంట్రీ ఇచ్చిన కన్నడ నటుడు కార్తీ విక్రంపై గుర్తు తెలియని కొందరు వ్యక్తులు దాడి చేశారు. అతని దగ్గరున్న వస్తువలన్నిం టిని దోచుకోవడం ప్రస్తుతం చర్చ నీయాంశంగా మారింది. వివరాలలోకి వెళితే విక్రం కార్తీ మంగళవారం రాత్రి 11.30గం.ల ప్రాంతంలో బసవేశ్వరనగర్‌లోని స్నేహితుడి ఇంటి దగ్గర అయనని డ్రాప్ చేసి తిరుగు ప్రయాణం అయ్యాడు. కిలోస్కర్ కాలనీ దగ్గరకి రాగానే ఎనిమిది మంది వ్యక్తులు కార్తీ కారుకి అడ్డంగా నిలుచొని అయన వాహనం ఆపారు. అతని దగ్గర ఉన్న మొబైల్ ఫోన్, నగదు, కారు తీసుకొని ఉడాయించడమే కాక అయనపై దాడి చేశారు. ఈ ఘటనలో కార్తీ చెవికి గాయాలు కాగా ప్రస్తుతం పుణ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బసవేశ్వరనగర్ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తొందరలోనే వారిని పట్టుకొని తీరతామని చెబుతున్నారు. విక్రం కార్తీ నటించిన అప్తమిత్ర2 మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటుండగా, త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు.

ప్రపంచంలో రెండో అతిపెద్ద పన్ను రేటు ఇదే!

గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్



న్యూఢిల్లీ :

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం గతేడాది జూలై 1 నుంచి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఏకీకృత పన్ను విధానం జీఎస్టీని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పన్ను విధానం చాలా క్లిష్టమైనదని వరల్డ్ బ్యాంకు తెలిపింది. ప్రపంచంలో రెండో అతిపెద్ద పన్ను రేటు ఇదేనని పేర్కొంది. ఇదే మాదిరి పన్ను విధానం కలిగి ఉన్న 115 దేశాల శాంపుల్స్ ఆధారంగా వరల్డ్ బ్యాంకు దీన్ని వెల్లడించింది. భారత్‌లో ప్రస్తుతం ఐదు పన్ను శ్లాబులున్నాయి. 0శాతం, 5శాతం, 12శాతం, 18శాతం, 28 శాతం. బంగారానికి ప్రత్యేకంగా 3 శాతం పన్ను, విలువైన రాళ్లకు 0.25 శాతం విధిస్తున్నారు. అల్కాహాల్, పెట్రోలియయం, స్టాంపు డ్యూటీలు, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రిసిటీ డ్యూటీలను జీఎస్టీ నుంచి ప్రభుత్వం మినహాయించిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా జీఎస్టీ అమలు చేస్తున్న దేశాల్లో 49 దేశాలు ఒకే శ్లాబును కలిగి ఉండగా.. 28 దేశాలు రెండు శ్లాబులను కలిగి ఉన్నాయని వరల్డ్ బ్యాంకు చెప్పింది. భారత్‌తో పాటే కేవలం ఐదు దేశాలు మాత్రమే నాలుగు లేదా అంతకంటే ఎక్కువ శ్లాబులను కలిగి ఉన్నాయని తెలిపింది. వాటిలో ఇటలీ, లక్సెంబర్గ్, పాకిస్థాన్, ఘనా దేశాలున్నాయని పేర్కొంది. అయితే పలు జీఎస్టీ శ్లాబులు కలిగి ప్రపంచ దేశాల్లో అత్యధిక పన్ను రేటు కలిగిన దేశంగా ఇండియా ఉందని వరల్డ్ బ్యాంకు వెల్లడించింది. అత్యధిక మొత్తంలో జీఎస్టీ శ్లాబులుండటంతో, ఈ శ్లాబు రేట్లను తగ్గిస్తామని అంతకముందే ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించిన సంగతి తెలిసిందే. 12 శాతం, 18 శాతం పన్ను శ్లాబులను కలిపేయాలని చూస్తున్నట్టు తెలిపారు. గతేడాది నవంబర్‌లో గౌహతిలో భేటీ అయిన జీఎస్టీ కౌన్సిల్, 28 శాతం పన్ను శ్లాబులో ఉన్న ఉన్న ఉత్పత్తులను 228 నుంచి 50కి తగ్గించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తొలి రోజుల్లో కొంత అంతరాయాలున్నాయని వరల్డ్ బ్యాంకు అభిప్రాయం వ్యక్తంచేసింది.

'మన బంగారం మంచిదైతే' అంటూ సీఎంను కించపరుస్తారా..: పల్లె



అమరావతి:

'మన బంగారం మంచిదైతే' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును పవన్ కల్యాణ్ కించపరచడం కరెక్ట్ కాదని చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అయన విలేకరులతో మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ మా నాయకుల మీద చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. పవన్ వెనుక బీజేపీ హస్తం ఉన్నట్లు అనుమానం ఉందన్నారు. పవన్ ను బీజేపీ ఒక పావులా వాడుకుందన్నారు.

కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయాలే కానీ మా మీద దాడి సరైనది కాదని రఘునాథరెడ్డి అన్నారు. తండ్రికి అపకీర్తి వచ్చేలా లోకేష్ ఏనాడు చేయలేదన్నారు. అలాగే ఆధారం లేని వ్యాఖ్యలు సరైనవి కావని, ఆవేశంతో మాట్లాడాడే తప్ప ఆలోచన లేదన్నారు. అధికారం దుర్వినియోగం చేయని నాయకుడు ఉన్నాడు అంటే అది ఒక్క చంద్రబాబేనన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టేలా పవన్ కల్యాణ్ మాట్లాడాడని, మాకు మద్దతు ఇచ్చినప్పుడు మా మేనిఫెస్టో పవన్ చూడలేదా అంటూ ప్రశ్నించారు.

విమానాలేవీ రద్దు కాలేదు..

ఇండియన్ ఎయిర్‌లైన్స్



న్యూఢిల్లీ:

టిట్టర్ హాక్ అయ్యి తప్పుడు సమాచారం వెళ్లిందని గుర్తించాం.. మా విమానాలేవీ రద్దు కాలేదు.. అని ఇండియన్ ఎయిర్‌లైన్స్ గురువారం ఒక ప్రకటనలో విమాన ప్రయాణి కులకు వెల్లడించింది. సైబర్ దాడిపై దర్యాప్తు చేపట్టారు. ఇది టర్కిష్ హ్యాకర్ల దాడిగా భావిస్తున్నారు. టర్కిష్ సైబర్ అర్మీ ఐయిల్దిత్ గ్రూప్ ఈ హ్యాకింగ్‌కు పాల్పడినట్లు గుర్తించి, ఎయిర్‌లైన్స్ అధికారిక టిట్టర్‌ను పునరుద్ధరించారు.

కాలిఫోర్నియాలోని స్కూల్‌లో కాల్పుల కలకలం.. ముగ్గురికి గాయాలు

కాలిఫోర్నియా :

కాలిఫోర్నియాలోని స్కూల్‌లో కాల్పుల కలకలం రేగింది. తరగతి గదిలో తుపాకీ కాల్పులు వినబడడంతో స్కూల్ లో విద్యార్థులు భయంతో బిక్కచచ్చిపోయారు. ఘటన వివరాల్లోకి వెళ్తే... కాలిఫోర్నియాలోని సీసైడ్ హైస్కూల్ లో న్యాయతరగతుల్లో భాగంగా రిజర్వ్ పోలీస్ ఆఫీసర్ అయిన డెనిస్ అలెగ్జాండర్ గన్ సేఫ్టీ తరగతులు నిర్వహిస్తున్నాడు. పాఠం చెబుతూ, గన్ లోడ్ అయిందో లేదో చెక్ చేస్తుండగా, పొరపాటున గన్ మిస్ ఫైర్ అయింది. బుల్లెట్ షెల్స్ తగిలి ఓ విద్యార్థి మెడకు గాయం కాగా, మరో ఇద్దరు విద్యార్థులకు తూటా గాయాలయ్యాయి. దీంతో హుటాహుటీన వారిని అసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

బీజేపీ కుట్రలో భాగమే పవన్ వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎం చినరాజప్ప



అమరావతి :

బీజెపి కుట్రలో భాగంగానే పవన్ నిన్న వ్యాఖ్యలు చేశారని డిప్యూటీ సీఎం చినరాజప్ప అన్నారు. గురువారం అయన మీడియాతో మాట్లాడారు. 'డబ్బులు తీసుకోండి.. జనసేనకు ఓటేయండి.. అని చెప్పడం విచారకరం. పవన్‌కళ్యాణ్, బీజెపి మద్దతు లేకుండానే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచాం. 2019లోనూ మేమే గెలుస్తామనే భయంతో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు' అని అయన అన్నారు.

తెలంగాణ బడ్జెట్ మొత్తం రూ.1,74,453 కోట్లు



హైదరాబాద్:

పేద, బలహీన వర్గాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఐదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. గురువారం శాసనసభలో అయన వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇది ఎన్నికల బడ్జెట్ కాదని.. ప్రజాకర్షక బడ్జెట్ అని అయన పేర్కొన్నారు.

తెలంగాణ బడ్జెట్ స్వరూపం

మొత్తం బడ్జెట్.. రూ.1,74,453కోట్లు
రెవెన్యూ వ్యయం.. రూ.1,25,454 కోట్లు
రెవెన్యూ మిగులు రూ.5,520కోట్లు
ద్రవ్యలోటు అంచనా.. రూ.29,077కోట్లు
జీడీపీలో ద్రవ్య లోటు 3.45శాతం
రాష్ట్ర అదాయం రూ.73,751కోట్లు
కేంద్రం వాటా రూ.29,041కోట్లు

బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా..

నీటి పారుదల రంగానికి రూ.25వేల కోట్లు
రెండు పడకగదుల ఇళ్లకు రూ.2,643కోట్లు
పంటల పెట్టుబడి మద్దతుకు రూ.12వేల కోట్లు
రైతు బీమా పథకానికి రూ.500 కోట్లు
వ్యవసాయ యంత్రీకరణకు రూ.522కోట్లు
బిందు తుంపర సేద్యానికి రూ.127కోట్లు
గురుకులాలకు రూ.2,283కోట్లు
అర్ అండ్ బీకి రూ.5,575కోట్లు
విద్యుత్ రంగానికి రూ.5,650కోట్లు
చేనేత, జౌళి రంగానికి రూ.1200 కోట్లు
పరిశ్రమల శాఖకు రూ.1,286కోట్లు

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు



ప్రశ్నోత్తరాల్లో మంత్రి లోకేశ్

అమరావతి:

శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా గ్రామాల్లో సురక్షిత తాగునీరు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలో పేతంపై మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు.. గ్రామాల్లో సురక్షిత తాగునీరు అందించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రం చేయడం, క్లోరినేషన్ క్రమం తప్పకుండా జరుగుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ శాఖల అనుసంధానం ద్వారా గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాని లోకేశ్ తెలిపారు. సీసీ రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, పంట కుంటలు ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడానికి కావాల్సిన చర్యలు అన్ని తీసుకుంటున్నామన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం 10 స్టార్ రేటింగ్ ఇస్తున్నామని.. ఈ రేటింగ్‌లో ప్రతి కుటుంబానికి నెలకి 10 వేల ఆదాయం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. ఇటీవల కాలంలో మిషన్ అంత్యోదయ దేశ వ్యాప్తంగా 83 ఉత్తమ గ్రామాలను ప్రకటిస్తే అందులో 33గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవే ఉన్నాయని గుర్తుచేశారు.

కృష్ణా నదిలో బస్ బోటు

బస్ బోటు లోపల లగ్జరీ సీటింగ్



కృష్ణా నదిలో బస్ బోటు
బస్ బోటు లోపల లగ్జరీ సీట్టింగ్

విజయవాద :

రాజధాని అమరావతికి వచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు ఏపీ టూరిజం అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా దిగుమతి చేసుకున్న పక్షి ఆకారంలో ఉన్న బస్సు బోటు.. కృష్ణా నదిలో చక్కర్లు కొట్టేందుకు సిద్ధమైంది. దీన్ని దాదాపు రూ.1.17 కోట్లు వెచ్చించి కొనుగోలు చేశారు. బుధవారం ఇంజనీరింగ్ అధికారులు దీనికి ప్రత్యేకంగా ఇంజన్‌ను ఏర్పాటు చేశారు. మరో నాలుగైదు రోజుల్లో కృష్ణా నదిలో ఇది చక్కర్లు కొట్టనుంది. ఇందులో 30 లగ్జరీ సీట్లు ఉంటాయి. సెంట్రలైజ్‌డ్ ఏసీ సిస్టమ్ ఉంటుంది. ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు. ఇది చాలా స్పీడ్‌గా వెళుతుంది. ప్రయాణికులు లోపల కూర్చుని నదిలో వెళ్లేటప్పుడు ఆనందంగా, అహ్లాదంగా గడిపే విధంగా అత్యాధునిక ఏర్పాట్లు చేశారు.


ఐపీఎల్‌లో నీటి వృథాపై పిటీషన్



ముంబయి:

ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణ సందర్భంగా లక్షలాది లీటర్ల నీటిని వృథా చేస్తున్నారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్‌జీటీ)లో పిటిషన్ దాఖలైంది. వేసవిలో దేశవ్యాప్తంగా తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కోనున్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌లను దేశం నుంచి తరలించాలని పిటిషన్‌లో కోరారు. బీసీసీఐ, యూనియన్ యూత్, స్పోర్ట్స్ మంత్రిత్వశాఖతో పాటు పంజాబ్, తెలంగాణ, బెంగాల్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర, న్యూఢిల్లీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు జలవనరులశాఖ కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రాథమిక నీటి అవసరాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో మ్యాచ్ అరంభానికి ముందు పిచ్‌ను సిద్ధం చేసేందుకు దాదాపు 60లక్షల లీటర్ల నీటిని వినియోగించడం సరికాదని పిటీషన్‌లో పేర్కొన్నారు. తాగునీటి కొరత, భూగర్భజలాలు అడుగంటుకు పోతున్న నేపథ్యంలో వృథాను అరికట్టాలని అల్వార్‌కు చెందిన హైదర్ అలీ ఎన్‌జీటీలో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై రెండు వారాల్లోపు సమాధానం తెలపాలని బీసీసీఐ, కేంద్ర, మ్యాచ్‌లకు వేదికలైన తొమ్మిదా రాష్ట్రాలను ఎన్‌జీటీ అదేశించింది. ఐపీఎల్ మ్యాచ్‌లు ఏప్రిల్ 7 నుంచి మే 27 వరకు జరగనున్నాయి.

జనసేన దోస్తీ జగన్‌తోనే: వైకాపా ఎంపీ



ఢిల్లీ:

పవన్‌కల్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీ జగన్ తోనే ఉంటుందని వైకాపా ఎంపీ వరప్రసాద్ అన్నారు. ఢిల్లీలో అయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా అంశంలో జనసేన, వైకాపా పరస్పర మద్దతు తోనే పోరాటం చేస్తాయని తెలిపారు. ఎన్నికల తర్వాత జగన్‌కు అవసరమైతే జనసేన ఎమ్మెల్యేల మద్దతు ఇస్తానని పవన్ హామీ ఇచ్చినట్లు అయన వెల్లడించారు. 'ఈ మధ్య పవన్ కల్యాణ్ ఫోన్ చేస్తే కలవడానికి వెళ్లా. ఈ సందర్భంగా వైకాపా తనపై విమర్శలు ఎందుకు చేస్తోందని అయన నన్ను అడిగారు. మా పార్టీని అవినీతి పార్టీ అని మీరు మాట్లాడుతున్నారు. పోలవరం సందర్శనకు మేము వెళ్తున్నామని తెలిసి మాకంటే ముందే మీరు వెళ్లారు. దీనికి తోడు ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడుతున్నారు. అందుకే మిమ్మల్ని విమర్శిస్తున్నాం అని చెప్పాను. తాను తెదేపాతో ఎంతమాత్రం లేనని.. అవసరమైతే జగన్‌కే మద్దతిస్తామని పవన్ చెప్పారు' అని వరప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

ఐష్‌కి అంత అవసరం ఏంటో

క్రేజ్ సంపాదించడం కోసం ఎక్స్ పోజింగ్ చేయడం.. దాన్ని కాపాడుకోవడం కోసం అందాల ప్రదర్శన చేయడం అన్నది.. గ్లామర్ వరల్డ్ తో తప్పని అవసరం. ప్రస్తుత జనరేషన్ లో ఈ హంగామా మరీ ఎక్కువ అయిపోతోంది. అయితే.. కొంతమందికి ఇలా చేయడం అవసరం లేదని చెప్పవచ్చు. మాజీ మిస్ వరల్డ్ ఐశ్వర్యారాయ్ గ్లామర్ హీరోయిన్ అనడంలో సందేహం లేదు. తన అందానికి ప్రతిభను జోడించి.. అంతర్జాతీయంగా గుర్తింపు సంపాదించింది. ఇండియాలో ఎంతోమందికి ఆరాధ్య దేవతగా మారిపోయింది. ఇప్పుడు ఆరాధ్య అనే అమ్మాయికి అమ్మ కూడా అయిపోయింది. ఫార్టీ ప్లస్ ఏజ్ లో ఇప్పుడు ఐశ్వర్యా రాయ్ నుంచి ఎక్స్ పోజింగ్ ఎవరూ ఆశించకపోవచ్చు. అలా చూపించాల్సిన అవసరం ఉన్న రేంజ్ ఆమెది కాదు. కానీ ఆశ్చర్యకరంగా ఐశ్వర్యరాయ్ రీసెంట్ గా ఫుల్ ఎక్స్ పోజింగ్ తో ఓ ఫోటో షూట్ చేసింది. క్లీవేజ్ షో చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.



భక్తుల పాలిట కల్పతరువు

నూకాంబికా అమ్మవారు

నేటి నుంచి నూకాంబిక అమ్మవారి జాతర ప్రారంభం

ఆలయంవద్ద ఏర్పాటుచేసిన చలువ పందిళ్లు

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు

జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీ మూర్తి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్తఅమావాస్య జాతర మహోత్సవం శుక్రవారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే అమ్మవారి ఆలయం చుట్టూ భక్తుల సౌకర్యార్థం తాటాకులతో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 16వ తేదీ శుక్రవారం రాత్రికి అమ్మవారి జాతర, 17వ తేదీ శనివారం కొత్తఅమావాస్య, 18వ తేదీ ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని తగు ఏర్పాట్లను చేపట్టినట్లు దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుజాత తెలిపారు. 16 నుంచి ప్రారంభం అయ్యే కొత్త అమావాస్య జాతర వచ్చేనెల 16వ తేదీ సోమవారం నెలపండగతో జాతర మహోత్సవం ముగుస్తుందని ఆమె తెలిపారు. ఈ నెలరోజులపాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిశాఖలకు చెందిన అధికారులు తగు ఏర్పాట్లును చేస్తున్నారు. ఇందులో భాగంగా జీవీఎంసీ నుంచి తాగునీటి ట్యాంకర్లు, ఎన్టీఆర్ వైద్యాలయం నుంచి ప్రత్యేక మెడికల్ క్యాంపు, అగ్నిమాపకశాఖనుంచి ఫైర్ఇంజన్, వివిధ స్వచ్ఛంద సంస్థ నుంచి మజ్జిగ, తాగునీరు, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. అలాగే స్వర్గీయ పీలా మహలక్ష్మినాయుడు చారిటబుల్ ట్రస్టు నుంచి గత ఏడాదివలే ఈ ఏడాదికూడా లక్షల వాటర్ ప్యాకెట్లను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సహకారంతో సిద్ధం చేయడం జరిగిందని సుజాత తెలిపారు.



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీ మూర్తి

అమ్మవారి ఆలయ చరిత్ర

600 ఏళ్ల కిందట 1450వ సంవత్సరంలో శ్రీ నూకాంబిక అమ్మవారు తొలుత కాకతాంబగా తొలుత ఇక్కడ ప్రతిష్ఠింపబడింది. ఆర్కాట్ నవాబు దగ్గర సైన్యాధిపతిగా పనిచేసిన కాకర్లపూడి అప్పలరాజు, కళింగ ఆంధ్రా ప్రభువైన బహుబలేందుకు ఓడించి అనకాపల్లి కేంద్రంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకు న్నారు. ఇప్పటి గవరపాలెం ప్రాంతంలో ఒక శత్రు దుర్భేద్యమైన కోటను నిర్మించి తమ ఇలవేల్పు కాకతాంబ గుడికి కోటకు దక్షిణంగా నిర్మించారు. తరువాత కాలంలో అప్పల రాజు వంశీయుడైన జగన్నాథ రాజును పాయకరావుపేటవద్ద జరిగిన యుద్ధంలో బ్రిటీష్‌వారు నియమించారు. విజయనగరం రాజుల తరు వాత కాలంలో బోడి జగన్నాథరాజును అనకాపల్లి కోటకు సామంతరాజుగా విజయనగరంరాజు నియమించారు. ఆయన అనేక సంవత్సరాలు బ్రిటీష్‌వారికి పన్నులు చెల్లించకపోవడంతో కోటను వేలం వేశారు. వైరిచర్ల ఆనందగజపతిరాజు కోటను వేలంపాటలో సొంతం చేసుకున్నారు. అప్పటి నుంచి వైరిచర్ల వంశీయులే దేవస్థానం శాశ్వత ధర్మకర్తలుగా వ్యవహరించేవారు.




ఇప్పుడు ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా కొలవబడుతున్న శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయం 1935వ సంవత్సరంలో దేవాదాయశాఖవారి ఆధీనంలోకి వచ్చింది. నాటి నుంచి దేవాలయం దిన దినాభివృద్ధి చెందుతూ ఎంతో సుందరంగా తీర్చిదిద్దబడిన 40 కాటేజీలు, క్యూ కాంప్లెక్సు, కళ్యాణమండపం నిర్మాణంవల్ల భక్తులకు, యాత్రికులకు అన్నివిధాలా సౌకర్యంగా ఉంది. పిలిచిన పలికే ఇలవేల్పుగా, కల్పవల్లిగా, తల్లిగా భక్తులు కొలిచే అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని ఉత్తరాంధ్ర జిల్లాల్లోనేకాక రాష్ట్రంలోనే మహిమల గల దేవతగా ప్రసిద్ధికెక్కింది. ప్రతీఏటా ఫాల్గున బహుళ అమావాస్య ఉగాది ముందురోజు నుంచి చైత్ర బహుళ అమావాస్య వరకు నెలరోజులపాటు శ్రీ అమ్మవారి జాతర మహోత్సవంలు అత్యంత వైభవంగా జరుపుతారు.

జాతరకు నెలరోజుల పాటు ప్రత్యేక బస్సులు

శ్రీ నూకాంబిక జాతరను పురస్కరించుకొని నెలరోజులపాటు అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ ప్రవీణ తెలిపారు. ఈ బస్సులను శనివారం కొత్తఅమావాస్య జాతర ప్రారంభం నుంచి 10 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారివద్దగల తోటాడ జంక్షన్‌వద్ద ప్రత్యేక బస్సుస్టాఫ్‌ను ఏర్పాటు చేశామన్నారు. వీటెనన్ని బస్సులు ఇక్కడ ఆపేందుకు రీజినల్ మేనేజర్ అనుమతిలో మరిన్ని బస్సులను భక్తుల సౌకర్యార్థం ఇక్కడ ఆపేందుకు కృషి ప్రవీణ చేస్తున్నామన్నారు.



ఆలయ ప్రధాన ముఖద్వారం



అమ్మవారి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన తాటాకు పందిళ్లు



విజయవంతంగా టూ వీలర్ మెగా ఎక్స్ఛేంచ్ మేళా

ఆకర్షిస్తున్న విభిన్న కంపెనీల మోటర్ వాహనాలు

విలువైన బహుమతులు, స్పాట్‌ఫైనాన్స్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పద్మపూజిత ఆటోఫైనాన్స్, విశాఖ ఆటో ఫైనాన్స్, సిరిఆటో ఫైనాన్స్, పవన్‌సాయి ఫైనాన్స్ సంయుక్తంగా పాతజైల్‌రోడ్డు ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా నిర్వహిస్తున్న టూ వీలర్ మెళా వాహనదా రులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ టూ వీలర్ ఎక్స్ఛేంజ్ మేళా విభిన్న రకాల బైక్స్, స్కూటీలు, బులేట్స్ నూతన, పాతవి కూడా అందుబాటులో వుంచారు. సామాన్యలకు కూడా బైక్ కొనుగోలు చేసుకునే విధంగా స్పాట్ ఫైనాన్స్ రాయితీలతో అందిస్తున్నారు. కొనుగోలు చేసిన వారికి రూ.1000 నుండి 4వేల రూపాయాలు స్క్రాచ్ కార్డులతో పాటు విలువైన బహుమతులు అందజేయడంతో వినియోగదారులు ఆకర్షితులౌవుతున్నారు. వినియోగదారుడు వాడుతున్న వాహనంపై ఫైనాన్స్ రుణసదుపాయం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ నెల 18న బంపర్ ప్రైజ్‌గా మొదటి బహుమతి రూ. 30వేలు, రెండో బహుమతి రూ. 20వేలు నగదు, మూడో బహుమతిగా రూ. 10వేలు పొందవచ్చునని పేర్కొన్నారు. మహిళలు ప్రత్యేకంగా అన్ని కంపెనీల మోడల్ స్కూటీలతో పాటు యువతకు కూడా వివిధ రకాల బైక్స్‌ను మేళాలో ప్రదర్శిం చారు. నూతన వాహనాన్ని ఫైనాన్స్‌లో కొనుగోలు చేయాలంటే బ్యాంకులతో చాలా సమయాన్ని, డాక్యూమెంట్స్ వృదా అవుతాయని, కాని ఈ మేళాలో నూతన, పాత వాహనాలకు కేవలం నిముషాల్లో చెక్ కూడా తీసుకోకుండా తక్కువ వడ్డీలకు రుణసదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజులు పాటు మెగా లోన్ ఎక్స్ఛేంజ్ మేళా విజయవంతగా కొనసాగందని, చివరిరోజు గురువారం సాయంత్రంతో ముగియనున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో విశాఖ ఆటో ఫైనాన్స్ అధినేత సాయిబాబా, సిరి ఆటో ఫైనాన్స్ అధినేత శ్రీనువాస్, పవన్ సాయి ఫైనాన్స్ సంస్థ ప్రతినిధి త్రినాధ్ పాల్గొన్నారు.



ఘనంగా సాయి కృష్ణా ప్యారడైజ్ ప్రారంభం

హాజరైన సినీ నిర్మాత దిల్‌రాజ్



డాబాగార్డెన్స్,న్యూన్‌లీడర్: నగరంలో డాబా గార్డెన్స్‌లో సాయి కృష్ణా ప్యారిడైజ్ హోటల్‌ను ప్రముఖ సినీ నిర్మాత వెంకటరమణ రెడ్డి(దిల్‌రాజు) చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఆయనతో పాటు సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ, వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, వీజే ఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దిల్‌రాజ్ మీడియాతో మాట్లాడు తూ తన స్నేహితుడు నాయుడు ప్రారంభించిన ఈ హోటల్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విశాఖపట్నం నలభైఎళ్ళుగా అభివృద్ధి చెందుతూనే వుందని అప్పటి నుండి మరోచరిత్ర, కొత్తబంగారు లోకం అనేక చిత్రాలు ఇక్కడ షూటింగ్ జరుగుతున్నాయన్నారు. శ్రీనివాస కళ్యాణం నితిన్‌తో షూటింగ్ జరుగుతుంది, అలాగే హాల్ గురు ప్రేమతో హీరో రామ్‌తో పూర్తిచేస్తు న్నామని అన్నారు. అలాగే మే నెలలో మహేష్‌బాబుతో సినిమా చేయనున్నట్లు తెలిపారు. హోటల్ అధినేత ఎన్ .వి.నాయుడు మాట్లాడుతూ విశాలమైన ప్రాగంణంలో రుచికరమైన రెస్టారెంట్‌తో పాటు కళ్యాణ మండపం కూడా వుందని వివిధ ఫంక్షన్‌లకు అనుగుణంగా రూపొందించడం జరిగిందన్నారు. సామాన్యులకు కూడా అందుబాటులో వుండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.

పదో తరగతి పరీక్షల దృశ్యాలు



-ఫోటోలు జి.తిరుపతిరావు, న్యూస్‌లీడర్

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832